## అధ్యాయము 11

# తలపై ముసుగు వేసికొనుట మరియు ప్రభువు రాత్రి భోజనమును గూర్చిన ఉపదేశములు

### తలపై ముసుగు వేసికొనుట (11:1-16)

పదకొండవ అధ్యాయములో ముసుకు వేసికొనుటను గూర్చిన పౌలు ఉపదేశములకంటె క్రొత్తనిబంధనలో కొన్ని లేఖన భాగములు అధిక ద్రిగ్భమ కలిగించేవిగా ఉన్నాయి. ఈ సంబంధములు కొరింథులోని సాంస్కృతిక మరియు మత వాతావరణమునకు ప్రత్యేకమైనవిగా కనిపిస్తాయి. క్రొత్తనిబంధనలో ఈ ప్రశ్నలు ఎక్కడ కనిపించవు. కొరింథీయుల అనుదిన జీవితములలో కలిసియున్న అభ్యాసములు మరియు ఆచారములను రెండువేల సంవత్సరములు గతించిన తరువాత తిరిగి నిర్మించుట కష్టమైన పని. కొరింథు అంతర్జాతీయ నగరము. పౌలు కాలమునకు దాదాపు వంద సంవత్సరములకు ముందు క్రొత్తగా కాపురములు ఏర్పరచుకొనిన రోమనుల ద్వారా వేయబడిన దాని పునాదులు, దానిపై ఒక ప్రత్యేక ముద్ర వేసినవి. గ్రీకులు అంగడి స్థలములలో మరియు ఇరుగుపొరుగున చొచ్చుకు పోయినారు మరియు యూదుల ప్రత్యక్షత తగినంతగా ఉన్నది.

సంఘము దాని బోధలు చేయుటకు మరియు దాని మార్పుచెందిన వారు కూడుకొనుట కొరకు సమాజ మందిరముల లోనికి లాగబడినారు, అయితే అది ఆరోగ్యకరమైన అన్యుల భాగస్వామ్యమును కూడ కలిగియున్నది. భక్తుల ఆరాధనలలో గ్రీకు మరియు రోమా దేవతలు ఇశ్రాయేలు దేవునితో పోటీ కెక్కినారు మరియు చక్రవర్తి కుటుంబీకులలో ఇటీవల మరణించిన వారిని ఆరాధించుటకు పుణ్యక్షేత్రములు మరియు దేవాలయములు ప్రసిద్ధికెక్కినవి. వివిధమైన మత విశ్వాసములు సాంఘీక వత్తిడికి

కారణమైనవి, అయితే వివాదములకు అవి మాత్రమే ఆధారము కాదు. ధనికులు మరియు పేదల మధ్య అనంతమైన ఖాళీతో కొరింథు సర్వసమభావముగల నగరమైయున్నది. తలపై ముసుగువేసి కొను టను గూర్చిన పౌలు హెచ్చరికలు ఈ మిశ్రమ మరియు సంక్లిష్ట సంస్కృతి యొక్క దృశ్యమునకు విరుద్ధముగా చదువబడవలెను.

కష్టమైన ఏ వాక్య భాగముసైనను వ్యాఖ్యానించుటకు సందర్భము ప్రాముఖ్యమైయున్నది; అయితే కొరింథులో తలపై ముసుగు వేసి కొను విషయము, సాధారణముకంటె ఎక్కువ క్లిష్టమైనది. 8:1లో ప్రారంభమయిన విగ్రహారాధనపై ప్రశ్నల యొక్క పొడిగింపుగా 11 వ. అధ్యాయము తీసికొనబడినదా లేక 12:1లో ప్రారంభమయిన అంతర్గత క్రియలపై మరియు సంఘ ఆరాధనపై ఇది క్రొత్త ప్రశ్నలను పరిచయము చేస్తుందా? "మీరు వ్రాసినవాటి విషయము" అను సూత్రము 8:1 మరియు 12:1 మధ్య కనిపించదు, అయితే 11:2లో "మిమ్మును మెచ్చుకొనుచున్నాను"అను మాటలతో ఈ పత్రిక క్రొత్త దిశను తీసికొంటుందని Anthony C. Thiselton వాదించినాడు. అతని దూరదృష్టి ఇలా ఉన్నది: ". . . [8:1-11:1] వెనుక [11:2-14:40]లో బలహీనుడైన సహోదరునిపట్ల ప్రేమయందలి దీర్ఘశాంతము కలిగియుండుట ఏకరూప అంశమైయున్నది, అనగా ఆరాధనకు కూడుకొను సమాజము యొక్క సందర్భములో వారి ప్రవర్తనయై యున్నది."[1]

Thiselton, ఒకడు విభేదించి, 8:1-11:1 యొక్క ఏకరూప అంశము విగ్రహారాధనకు క్రైస్తవుని సరైన స్పందనయైయున్నది మరియు 11:2-34 ఆ అంశమును ఇతర ప్రాంతములకు తీసికొని వస్తుంది, అలాగే సమాజకూడికకు మరియు ఆరాధనకు తీసికొని వస్తుంది అని స్పందించవచ్చును. బలహీనుడైన సహోదరుని కొరకైన సంబంధము, విగ్రహారాధ ఆలయములలో మాంసమును తినుటకు విరుద్ధముగా అపొస్తలుని నిషేధములో ఒకేఒక ఆలోచనయై యున్నది. ఆకరికి తలపై ముసుగు వేసికొనుటకూడ విగ్రహారాధనతో కొంత సంబంధము కలిగియుండవచ్చును.

కొరింథులో వివిధ మతములలో వృద్ధిచెందిన, తలపై ముసుగు వేసికొనుటను గూర్చిన ప్రశ్నలను వాదించుటకు Richard E. Oster, Jr., ఆలోచించదగిన పరిశోధనను తెలియజేసినాడు. తలపై ముసుగులను గూర్చిన మరియు ప్రభువు రాత్రి భోజనమును గూర్చిన పౌలు హెచ్చరికలు, 8 నుండి 10 అధ్యాయములలో విగ్రహములకు మాంసమును అర్పించుటను గూర్చిన మరియు 12 నుండి 14 అధ్యాయములలో సమాజములో ప్రవర్తనను గూర్చిన ప్రశ్నల మధ్య ఉపయోగకరమైన ఆచారములుగా పనిచేసినవి అని అతడు ముగింపునకు వచ్చినాడు.[2]

## పౌలు మాదిరి (11:1)

**[1]నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి.**

**వచనము 1.** సాధారణ అంగీకారముతో, ఈ వచనము 10వ. అధ్యాయము చివరిలో సరిగా సరిపడి ఉంటుందని బైబిలు వ్యాఖ్యానకర్తలు ముగింపునకు వచ్చినారు. విగ్రహముల యొక్క దేవాలయములలో విగ్రహార్పితమైన మాంసమును తినుటను గూర్చి అపొస్తలుడు సంఘమును హెచ్చరించిన తరువాత, కొరింథీ క్రైస్తవులు దేవునికి మహిమ చెల్లించుటలో మరియు యూదులకు అన్యులకు ఆటంకముగా ఉండకుండుటలో తనను **పోలి నడుచుకొనవలెనని** అతడు వాదించినాడు (4:16 చూడండి). అతనిని పోలి నడుచు కొన వలెనని అతడు ఫిలిప్పీయులను మరియు థెస్సలొనీక యులను పిలచినాడు (ఫిలిప్పీ. 3:17; 4:9; 1 థెస్స. 1:6; 2 థెస్స. 3:9).

## పౌలు పరిచయము (11:2, 3)

**[2]మీరు అన్నివిషయములలో నన్ను జ్ఞాపకము చేసికొనుచు, నేను మీకు అప్పగించిన కట్టడలను గైకొనుచున్నారని మిమ్మును మెచ్చుకొను చున్నాను. [3]ప్రతి పురుషునికి శిరస్సు క్రీస్తనియు, స్త్రీకి శిరస్సు పురుషుడనియు, క్రీస్తునకు శిరస్సు దేవుడనియు మీరు తెలిసికొనవలెనని కోరుచున్నాను.**

11:2-16లో పౌలు చర్చను చదువుట ప్రారంభించుటలో రెండు వాస్తవములు గమనించతగినవై యున్నవి. మొదట, క్రొత్తనిబంధనలో తలలపై ముసుకు వేసికొనుటను గూర్చి ఎక్కడ ఉదహరింపబడక పోవుటనుబట్టి, కొరింథీ సంఘమునకు ప్రత్యేకమైన పరిస్థితిని అపొస్తలుడైన పౌలు సంబోధించియుండవచ్చును. రెండవది, ఆ సంస్కృతిలో, 8:1తో ప్రారంభమైన ప్రత్యేకమైన విగ్రహారాధక మూలక ములకు క్రైస్తవులు అంటిపెట్టుకొనియుండు శోధన ఈ పత్రిక యొక్క అంశమైయుండవచ్చును. అన్యుల ఆచారములతో కొరింథీ క్రైస్తవులు సంబంధము కలిగియున్న పద్ధతిలో, తలలపై ముసుకు వేసికొనుట స్పష్టముగా ఏదో సంబంధము కలిగియున్నది.

కొరింథీయుల జీవితములలో తల ముసుకులను గూర్చిన గందరగోళములకు ఇతర మూలకములు తోడ్పడియుండవచ్చును. కొరింథు సాంఘీక జీవితములో గ్రీకు నైతికతలు గాకుండ, రోమా నైతికతలు వ్యాపించియున్నవని గుర్తించుట మొదట ప్రాముఖ్యమై యున్నది. వారి దేవతలకు చేయు పూజలో ప్రార్థించునప్పుడు ఒక విధమైన బట్టను వారి తలలపై లాగుకొనుట రోమాలోని స్త్రీ పురుషులిరువురికి అభ్యాసమైయున్నదనునది మరొక ఆలోచన. దానితో పాటు, యూదుల సమాజములలో తలను కప్పునట్లు గుడ్డ లాగుకొనుట విధేయతకు అర్థము. మత సంబంధమైన విషయము లలో కుటుంబములలో భర్త/తండ్రి సంపూర్ణాధికారము కలిగి యున్నారనునది ఇంకా మరొక ఆలోచన. చివరిగా, మత సంబంధ మైన మరియు ఇతర కూడికలలో స్త్రీ పురుషులు సాధారణముగా అంతర్గతముగా కలిసిఉండరని మనము గుర్తుంచు కొనవలెను.

అయినప్పటికి, సంఘ కూడికలలో, 14వ అధ్యాయము స్పష్టము చేసినట్లు, స్త్రీలు పురుషులు కలిసి ఉంటారు. అదనముగా, సాంప్రదాయ విరుద్ధముగా ఇళ్ళు బాడుగకు

ఇచ్చు ఏర్పాటైన, బయటి వ్యక్తుల గృహములలో వారు కూడుకొనెడివారు. కలగాపులగమైన సాంఘీక ఏర్పాటులో, యోగ్యమైన సమాజ మాదిరులు, స్త్రీ పురుషుల ప్రవర్తనను క్రమపరచు గౌరవప్రదమైన ఆచారములు అన్వయించు టపై, కొరింథులోని సంఘము యొక్క కూడికలలో గందరగోళము మరియు జగడములు క్రైస్తవుల అనుభవమయినవి. వారు దేవుని ఆరాధించుటకు కూడివచ్చుచుండగా స్త్రీ పురుషులు సమకాలిక సాంఘీక సభలు జరుపుకొనుటకు ప్రయత్నించెడివారు. అందువలన క్రైస్తవ విశ్వాసమును అవలంభించుట వత్తిడికి ఫలితమైనది. ప్రశ్నలు సున్నితమైనవి మరియు బలమైన ఉద్దేశము లు కలిసియున్నవి.

**వచనము 2.** తాను ఏమి చెప్పవలెననుకొనినాడో దానికి అపొస్తలుడు కొరింథీయులను సిద్ధపరచుచుండగా, అతని మాటలు ప్రతిఒక్కరిని సంతోషపరచలేవని అతనికి తెలుసు. స్తుతులను మరియు సంఘము అతనికి చూపిన గౌరవమునకు అభినందనను తెలుపుటపై ఆధారపడి అతను అంశమును సందించినాడు. తలపై ముసుకు వేసికొనుటను గూర్చి ముందుగా మరియు ఇప్పుడు లేచిన ప్రశ్నలు, పౌలు వారికి ఏమి బోధించినాడో దానిని కొరింథీ క్రైస్తవులు జ్ఞాపకముంచుకొనగలరు. ఆయన వారికి అందించిన సాంప్రదాయము లను వారు అనుసరించుటకు చింత కలిగియున్నారు. అనుసరింపబ డిన మాటలలో దేనినైనా తిరస్కరించుట లేక చేయబడిన బోధలలో దేనినైనా వారు అంగీకరించకపోవుట; వారిపట్ల తనకున్న అభినందన వెలుగులో ఆలోచించబడుతుంది.

"(మీరు వ్రాసిన) వాటి విషయము"నకు సంబంధించి పౌలు తలపై ముసుకు వేసికొను నిర్ణయమును ఆచారముగా పరిచయము చేయలేదు కాని మిమ్ములను మెచ్చుకొనుచున్నానుతో పరిచయము చేసినాడు. కాబట్టి, 8:1లో పరిచయము చేసిన అదే సాధారణ ఉపదేశముల వర్గము క్రిందకు ఇవికూడ స్పష్టముగా వస్తాయి: "విగ్రహములకు బలి అర్పించినవాటి విషయము." తలపై ముసుకు వేసికొనుట ప్రత్యక్షముగా విగ్రహములకు బలి ఇచ్చుటతో కలుపబడ నందున, విగ్రహారాధన సంస్కృతిలో క్రైస్తవుడుగా జీవించుటకు అది సంబంధించియున్నది. ఈ ఏర్పాట్లలో ఎలా ప్రవర్తించవలెనో క్రైస్తవుడు ఎరుగవలసి యున్నది. బహుశా, కొరింథీ పత్రిక తెచ్చిఇచ్చిన ముగ్గురు మనుష్యులు (16:17) పౌలు శ్రద్ధను, తలపై ముసుకులు వేసికొనుట వైపు త్రిప్పి ఉంటారు.

**వచనము 3.** ఈ వచనమును చర్చించుటలో **శిరస్సు** అనగా పౌలు ఉద్దేశమేమిటో అనునది ప్రాథమిక సమస్యయైయున్నది. మొదట, నవీన ఆంగ్లములో, "శిరస్సు" సాధారణముగా నియంత్రించు శక్తిని లేక అధికారమును సూచిస్తుంది: ఒక సంఘము యొక్క శిరస్సు దార్శనిక సభికులలో ఒకరు కావచ్చును. రెండవది, పురాతన ప్రపంచములో ఆ మాట అలా వాడబడలేదని కొందరు చెప్పినారు. "శిరస్సు" "నదులకు శిరస్సు"వలె వివేకమునకు ఆధారముగా వాడబడినదని లేక "తరగతికి శిరస్సు"వలె ఒక స్థల ప్రాధాన్యముగా వాడబడినదని వారి వాదము. అలాగైతే, క్రీస్తుపై దేవుని అధికారము ప్రశ్నింపబడుట మాత్రమేకాక, స్త్రీపై పురుషుని అధికారము కూడ ప్రశ్నింపబడుతుంది. దానికంటె అది ప్రత్యేకమైన స్థల ప్రాధాన్యతకు సంబంధించి ఉన్నది. ఉదాహరణకు,

పురుషుని సృష్టి మొదట సంభవించినది, తరువాత స్త్రీ సృజింపబడినది. ఈ దృశ్యము ప్రకారము, పురుషుని అధికారము లేక స్త్రీ లోబరచుకొనుట కంటె మానవుడు మొదట సృజింపబడిన ప్రాధాన్యతకు గుర్తుగా స్త్రీ తలపై ముసుగు వేసికొనుటతో పౌలు అంశము ఎక్కువ ముడిపడియున్నది.

ఈ భాగములో "శిరస్సు" (κεφαλή, *kephalē)* అను మాటయొక్క పౌలు ప్రత్యేక వాడుక, కొరింథులోని పరిస్థితిని సంబోధించుట కొరకు అతడు ఈ పదజాలమును సృష్టించుటను తెలియజేస్తుందని OSter, వాదించినాడు. అతడిలా చెప్పుకొంటు పోయినాడు:

> ప్రత్యేకముగా, క్రీస్తు మరియు ప్రతి పురుషుని మధ్య సంబంధమును తెలుపుటకు పౌలు ఈ "శిరస్సు" (*kephalē*) అను మాటను ఎక్కడ ఉపయోగించలేదు. లేక పురుషులు స్త్రీలకు మధ్య సంబంధమును చిత్రించుటకు పౌలు ఈ మాటను ఉపయోగించుటలో ఎక్కడ రుజువులను స్థిరపరచలేదు.[3]

ఎఫెసీ. 5:21-33 భార్యలు భర్తలను గూర్చిన అదనపు వివరముల (*kephalē*) (పుటక్రింద వివరణ లేక అధస్సూచి)లో, పురుషులు స్త్రీలకు మధ్య అతి సాధారణ సంబంధమును సూచించలేదు. అయితే, పురుషులు స్త్రీలనుండి భర్తలు భార్యల సంబంధమును చక్కగా విభజించవచ్చునా అని ఒకడు ఆశ్చర్యపో వచ్చును. ఒక్కసారి పురుషులు స్త్రీల మధ్య సంబంధము స్పష్టపరచబడితే, ఒకరికొకరు వివాహము చేసికొనిన పురుషుడు మరియు స్త్రీకి ముగింపులు కచ్చితముగా అన్వయించవచ్చును.

"శిరస్సు" అధికారమునకు సంబంధించిన ఏ అర్థమును వహించలేదని చెప్పుటను గట్టి ప్రయత్నముతో తర్కించవచ్చును. అధికారములో ఉన్న ఒకనిగూర్చి మాటలాడుటకు గ్రీకు-రోమా ప్రపంచము సాధారణముగా "శిరస్సు"ను వాడినదని కొంతమంది పండితులు రుజువులను జూపినారు, ఉదాహరణకు, ప్రభుత్వ అధికారి. Joseph A. Fitzmyer, LXX మరియు Philo మరియు రచనలు మరియు ఇతర ఆధారములనుండి రుజువులను పరశీలించినాడు. "తార్సువాడైన పౌలు లాంటి హెల్లేనియ యూదా రచయిత ఒకని మీద అధికారము లేక ప్రభుత్వము యొక్క భావములో 1 కొరింథీ. 11:3లో సవజూష్ట్రaశ్రీవ 'శిరస్సు'గా అర్థము చేసికొనబడినదని బాగుగా అనుకొనియుండవచ్చును."[4] ఇవ్వబడిన సందర్భములో *kephalē* "శిరస్సు" స్థల ప్రాముఖ్యతను మరియు ఇంకా కొన్నిసార్లు అధికారమును నిర్వహించుటను సూచిస్తుందని ఒకడు అనుమతిగా తీసికొనవచ్చును.

గ్రీకు సంస్కృతిలో పురుషులు స్త్రీల మధ్య పరస్పర సాంఘీక చర్యలు తరచుగా ఉండెడివి,[5] కాబట్టి సంఘ సభలలో స్త్రీ పురుషులు కలసియుండుట వారికి ఎబ్బెట్టుగా ఉండి యుండవచ్చును (14:34 చూడండి). వారి పాత్రలను గూర్చి ప్రశ్నలు ఉండి యుండవచ్చును. అధికారమునకు మరియు విధేయతకు సంబంధించిన ప్రశ్నలు, పోషించుటకు మరియు సంఘములో బోధించుటకు ప్రతివ్యక్తి ఎంత సహాయపడవలెనను ప్రశ్నలతో పెనవేసికొనియున్నవి.

### పౌలు వివరణ (11:4-16)

**4ఏ పురుషుడును తలమీద ముసుకు వేసికొని ప్రార్థన చేయునో లేక ప్రవచించునో, ఆ పురుషుడు తన తలను అవమానపరచును. 5ఏ స్త్రీ తలమీద ముసుకు వేసికొనక ప్రార్థనచేయునో లేక ప్రవచించునో, ఆ స్త్రీ తన తలను అవమానపరచును; ఏలయనగా అది ఆమెకు క్షౌరము చేయబడినట్టుగానే యుండును. 6స్త్రీ ముసుకు వేసికొననియెడల ఆమె తల వెండ్రుకలు కత్తిరించుకొనవలెను. కత్తిరించుకొనుట యైనను క్షౌరము చేయించు కొనుటయైనను స్త్రీకవమానమైతే ఆమె ముసుకు వేసికొనవలెను. 7పురుషుడైతే దేవుని పోలికయు మహిమయునై యున్నాడు గనుక తలమీద ముసుకు వేసికొన కూడదు గాని స్త్రీ పురుషుని మహిమయై యున్నది. 8ఏలయనగా స్త్రీ పురుషుని నుండి కలిగెనే గాని పురుషుడు స్త్రీనుండి కలుగలేదు. 9మరియు స్త్రీ పురుషునికొరకే గాని పురుషుడు స్త్రీ కొరకు సృష్టింపబడలేదు. 10ఇందువలన దేవదూతలనుబట్టి అధికార సూచన స్త్రీకి తలమీద ఉండవలెను. 11అయితే ప్రభువునందు స్త్రీకి వేరుగా పురుషుడు లేడు పురుషునికి వేరుగా స్త్రీ లేదు. 12స్త్రీ పురుషునినుండి ఏలాగు కలిగెనో ఆలాగే పురుషుడు స్త్రీ మూలముగా కలిగెను, గాని సమస్తమైనవి దేవుని మూలముగా కలిగియున్నవి. 13మీలో మీరే యోచించుకొనుడి; స్త్రీ ముసుకులేనిదై దేవుని ప్రార్థించుట తగునా? 14పురుషుడు తల వెండ్రుకలు పెంచుకొనుట అతనికి అవమా నమని స్వభావసిద్ధముగా మీకు తోచును గదా? 15స్త్రీకి తల వెండ్రుకలు పైటచెంగుగా ఇయ్యబడెను గనుక ఆమె తల వెండ్రుకలు పెంచుకొనుట ఆమెకు ఘనము. 16ఎవడైనను కలహప్రియుడుగా కనబడినయెడల మాలోనైనను దేవుని సంఘములోనైనను ఇట్టి ఆచారము లేదని వాడు తెలిసి కొన వలెను.**

**వచనము 4.** ప్రార్థించుచుండగా పరిశుద్ధాత్మ ప్రత్యేక వరము ఇవ్వబడవచ్చును లేక ఇవ్వబడకపోవచ్చును, అయితే ప్రవచించు చుండగా కచ్చితముగా ఇవ్వబడుతుంది. సంఘము కూడుకొని యున్నప్పుడు వారు అభ్యసించు ఈ రెండు చర్యలను పౌలు సూచిస్తున్నాడు.[6] **ఏ పురుషుడు తలమీద ముసుకు వేసికొని** (“శిరస్సుకు ఆ ప్రకారము కలిగియుండుట”అని అక్షరార్థము)అను పదసముదాయము పొడవైన జుట్టును సూచించవచ్చును, దాని తరువాత వచ్చిన సూచన పౌలు తలను కప్పుకొనుటను గూర్చి మాటలాడుచున్నాడని స్పష్టము చేస్తుంది. అపొస్తలుడు, జుట్టుద్వారా వచ్చిన సహజ ముసుకు మరియు తలను కప్పుకొనుటకు వేరే వస్తువును వాడుటకు మధ్య భేదమును చూపుచున్నాడు. విషయము ఒకనిది పొడవు జుట్టు అయినట్లయితే, ఆరాధనకొరకు పురుషుడు ఎల్లప్పుడు తన జుట్టును క్షౌరము చేయించవలెనని పౌలు వాదిస్తున్నట్లు కనబడుతుంది. అలాంటి అవసరతను నమ్ముట కష్టము. దానితోపాటు అతడు స్త్రీ పొడవైన జుట్టు ఆమెకు “ఘనము” అని సూచించినాడు (11:15). ఆమె ఘనతను స్త్రీ ఎందుకు కప్పుకొనవలెను? Ben Witherington III, ప్రకారము:

> జుట్టును గూర్చిన పౌలు చర్చ (వచనము 14 నుండి) తల ముసుకులాంటి ఒక రకమైన ఉదాహరణతో . . . సహకరించు వాదముగా ముగింపుకు తేబడినది.

విషయము తల ముసుకులు.[7]

ఇటీవల కాలపువి కొన్నిటితో కలిపి పాత వ్యాఖ్యానములు, పురుషుల తల ముసుకును గూర్చిన పౌలు వ్యాఖ్యను పురుష చదువరులు మరియు స్త్రీ చదువరులు ఇద్దరిని సంబోధించుచు అలంకారిక సాధనములుగా జొప్పించబడినట్లు వ్యాఖ్యానించినవి. ఈ ఆలోచన ప్రకారము, పురుషులు వారి తలపై ఏమి ధరిస్తున్నారను దానిని గూర్చి పౌలు సంబంధము లేనట్లున్నాడు; తల ముసుకులను గూర్చిన అతని హెచ్చరికలు స్త్రీలను గూర్చినవి. అలాంటి అధ్యయనము తప్పు దృక్పథము కలిగినదని Oster తెలియ జేసినాడు. అన్యుల ఆరాధన సమయములో రోమా స్త్రీ పురుషులు తలలపై ముసుకులు ధరించుట సాధారణమని సాహిత్య మరియు పురావస్తు ఆధారములు సూచిస్తున్నాయి.[8] క్రైస్తవ పురుషులు తలలను కప్పుకొనుట అపొస్తలునికి ముఖ్యమైన విషయము.

మొదటి అర్ధ శతాబ్దములో రోమా సంస్కృతి కొరింథులోనికి చొచ్చుకొనిపోయినది. వారి దేవతలకు కర్మకాండలు నిర్వహించు చున్నప్పుడు తమ తలలపై ఒకవిధమైన ముసుకును కప్పుకొనుట; ఆరాధకులు, ముఖ్యముగా పురుషులు, స్త్రీలు కూడ ఎదురుచూచిన రోమా మత అభ్యాసము. కొరింథులోని రోమా వారసత్వపు క్రైస్తవులు, "ప్రార్థనచేయునప్పుడు లేక ప్రవచించునప్పుడు" తలలపై ముసుకులు వేసికొను అభ్యాసమును స్పష్టముగా కొనసాగించు చున్నారు. "ఆరాధనా సమయములో పురుషులు తలలను కప్పుకొనుట 11:3లో స్థిరపరచబడిన పురుష 'నాయకత్వము'నకు వ్యతిరేకము" అని పౌలు అనుకొనినాడని Oster సమర్థించినాడు.[9]

రోమా అభ్యాసమును అనుసరిస్తూ క్రైస్తవ సమాపేశములలో తల ముసుకులు వాడు పురుషుల అభ్యాసమును సరిచేయుటకు పౌలు సూస్తున్నాడనునది విశదమైయున్నది. "ప్రార్థనచేయునప్పుడు లేక ప్రవచించునప్పుడు" తమ తలలపై ముసుకు వేసికొనని స్త్రీలను (రోమావారైనా, ఇతరులైనా) కూడ అపొస్తలుడు సరిచేయుచున్నాడు.

"స్త్రీలకు మరియు పరుషులకు అన్వయించబడిన రోమా అర్పణ అభ్యాసపు వాస్తవము ఈ వివరణను సంక్లిష్టము చేస్తుంది"[10] అని Everett Ferguson చెప్పినాడు. అతడిలా వ్రాసినాడు:

> 1 కొరింథీ. 11 యొక్క సాంఘీక సందర్భమును మనము తిరిగి నిర్మించినట్లయితే, ఒక సంపన్న సభ్యుల లేక కనికరము గలవారి గృహములో (లేక గృహములలో) కూడుకొనిన సంఘము లేక ఒక క్రైస్తవ గుంపును మనము ఊహించుకొనవలెను. ఆ గృహములోని స్త్రీలు వారి స్వంతఇంటిలో స్వేచ్ఛగా మాటలాడుటకు మరియు తలపై ముసుకు లేకుండ ఉండుటకు అలవాటు పడినారు. ఆ పరిస్థితిలో ప్రత్యేక లక్షణమునుబట్టి "మీరు సంఘమందు కూడియున్నప్పుడు" (1 కొరింథీ. 11:18), "సంఘమంతయు ఏకముగా కూడి" (1 కొరింథీ. 14:23) యున్నప్పుడు, బహిరంగ కూడికకు తగినట్లుగా వస్త్రధారణ ప్రవర్తన ఉండవలెనని పౌలు ఆజ్ఞాపిస్తున్నాడు.[11]

**వచనము 5. ఏ స్త్రీ తలమీద ముసుకు వేసికొనక ప్రార్థనచేయునో లేక ప్రవచించునో ఆ స్త్రీ తన తలను అవమానపరచును** అనునది స్పష్టముగా తన స్వంత తలయైయుండును; అనగా, ఆమె తనపైకి తానే అవమానము తెచ్చుకొనును. 11:3లో పౌలు చేసినట్లే 11:5లో తన భర్తకొరకు "శిరస్సు" అను మాటను అలంకారరూపముగా వాడినాడని పట్టుపట్టుటకు కారణమేమీ లేదు.

పరిశుద్ధాత్మ ప్రభావము క్రింద ప్రవచించటము జరుగుతుంది. ఒకవేళ పౌలు తన మనస్సులో కలిగియున్న ప్రార్థన ప్రవచించుటలో భాగమైయుండవచ్చును. పరిశుద్ధాత్మ ప్రభావముక్రింద "ప్రార్థించు లేక ప్రవచించు" స్త్రీయొక్క చర్యను పరిమితిలో ఉంచవలెనని పౌలు అనుకొనలేదు; అయితే, అలాంటి విషయములో కూడ, పురుషులు స్త్రీల మధ్య సరైన సాంస్కృతిక వ్యత్యాసములను గుర్తించుటకు చిహ్నముగా స్త్రీ తన తలపై ముసుకు ధరించవలెనని పౌలు ఆజ్ఞాపించినాడు (14:34, 35 పై వ్యాఖ్యానములను చూడండి).

తన తలకు ముసుకులేకుండ క్రైస్తవ స్త్రీలు బహిరంగముగా కనిపించుటలో పౌలు అభ్యంతరము బహుశా అతని యూదా/ పరిసయ్యుల అధ్యయనములో వేరుపారి ఉండవచ్చును. ఒక యూదా స్త్రీ వివాహము చేసికొనినప్పుడు, యుక్తమైన కొన్ని సూత్రములను అనుసరించవలెనని ఎదురుచూడబడుతుంది:

> తన తలను చుట్టి తన గడ్డముక్రిందకు దిగునట్లు ముసుకు ధరించవలెనని ఆమె కోరబడుతుంది. తలపై ముసుకులేకుండ ఎప్పుడు బయటకు వెళ్ళకూడదని ఆచారము కోరుతుంది. వివాహ వరకట్నము తిరిగివ్వకుండ, దానిని ఆధారము చేసికొని తన భర్త విడాకులు కోరుట చాలా సిగ్గుమాలిన పని.[12]

పురుషులు స్త్రీలు దేవుని ఎదుట ఏకముగా ఉన్నారు (గలతీ. 3:28) ఈ రెండింటి మధ్య సాంస్కృతిక వ్యత్యాసములు త్రోసిపేయ బడలేదు. కొరింథులోని క్రైస్తవ స్త్రీ, తలపై ముసుకులేకుండ ప్రార్థించుట లేక ప్రవచించుట, సాంప్రదాయము మరియు దైవ బయలుపాటు (1 కొరింథీ. 11:8, 9) మరియు స్వభావసిద్ధత (11:14) పై ఆధారపడి ప్రస్తుత సాంస్కృతిక పద్ధతులను బహిరంగముగా తిరస్కరించుట అవుతుంది, అది ఆమెకు అవమానము.

తన వాదమును నొక్కి చెప్పుటకు పౌలు అతిశయోక్తిని వాడినాడు. తన తలపై ముసుకు లేకుండ ప్రార్థించు లేక ప్రవచించు స్త్రీ, తన తలను అవమానపరచును **అది ఆమెకు క్షౌరము చేయబడినట్టుగానే యుండును** అని అతడు నిశ్చయించినాడు. అపొస్తలుడు ధైర్యముగల అలంకారమును వాడుచున్నాడు. క్షౌరము చేయబడిన తల కలిగియుండుట స్త్రీకి అవమానము; అయితే పౌలు ఇక్కడ వేశ్యను సూచించుటలేదు, లేక కొరింథులోని వేశ్యలు తలలు క్షౌరము చేయించుకొంటారను రుజువేది సూచించబడలేదు.[13] "ఏ ప్రామాణికతనైనా వహించుటకు వాదముకొరకు, స్త్రీయొక్క తల క్షౌరము చేయబడుట సహజసిద్ధమైన కప్పును తీసివేయుట, అది అసహజమైన స్థితి, మరియు అది ఈ సంస్కృతిలో కొంత అవమానమును సూచించవచ్చును."[14] పౌలు *కేవలము, స్త్రీ తన తలపై ముసుకు ధరించియుండగా, పురుషుడు తన తలను కప్పుకొనగూడదని చెప్పుచున్నాడు.*

**వచనము 6.** బోడి తలలతో బహిరంగముగా కనిపించు కొరింథీ స్త్రీలు బహిరంగ తిరస్కారమునకు గురౌతారని వ్యాఖ్యానకర్తలు నొక్కిచెప్పుట అనవసరమైన కలవరమవుతుంది. పౌలు జుట్టు పొడవునో లేక శైలినో సంబోధించుటలేదు. స్త్రీ పురుషులకు జుట్టు పొడవుకు సంబంధించిన ప్రశ్న, ఉదాహరణ మాత్రమే గాని అసలు విషయము కాదు. **స్త్రీ ముసుకు వేసికొననియెడల ఆమె తల వెండ్రుకలు కత్తిరించుకొనవలెను** అను అతని ఉద్దేశమునకు ఆధారమై సమీపములో ఉన్న ఏ వాదమున కొరకు పౌలు మనవి చేయలేదు. పొడవైన జుట్టు ఉండుట పురుషునికి అవమానము మరియు స్త్రీకి ఘనత అవుటవలన (11:14, 15), తల ముసుకును ధరించుట స్త్రీయొక్క స్థాయిని వృద్ధిచేస్తుంది అయితే పురుషునిబట్టి వచ్చు ఘనతను మళ్ళిస్తుందనునది సూచన. నేడు అనేక మందికి పౌలు వాదన గందరగోళముగా ఉన్నట్లు కనబడినప్పటికి, యూదా మరియు అన్య నేపథ్యము నుండి వచ్చిన కొరింథీ క్రైస్తవులకు అది అర్థవంతమైనది ఎందుకంటె అది వారి జీవితానుభవముల నుండి లాగబడినది.

స్త్రీ పురుషులు ఒకరితో ఒకరికిగల వారి సంబంధములలో, సాంఘీక మాదిరులకు సంబంధించిన సమీప ప్రశ్న, సరియైన ప్రవర్తనను ప్రత్యేకపరుస్తుంది. స్త్రీ జుట్టు యొక్క పొడవునకు ఏ ఫలితము లేకపోవుటవలన, సాంఘీక మాదిరులు దుర్నీతివి లేక మతవిరుద్ధమైనవి కాకపోయినట్లయితే క్రైస్తవుడు వాటిలో నివసించవచ్చునని ఈ వాక్యభాగము సూచిస్తుంది. కొరింథులో స్త్రీ పురుషులిద్దరి మధ్య సాంఘీక వ్యత్యాసము కొరకు బోడితల లేక ముసుకులేని తల రెండు అలక్ష్యము చేయబడినవి.

**వచనము 7.** స్త్రీలు తలపై ముసుకు వేసికొనవలెను పురుషులు వేసికొననక్కరలేదు అని చూపించుటకు సాంఘీక పద్ధతులకు అనుమతి కోరి అపొస్తలుడు 11:7లోని బయలుపాటుకు తిరిగినాడు. 11:3లో తాను చెప్పిన విషయమును అతడు అభివృద్ధి చేసినాడు: ప్రతి పురుషునికి శిరస్సు క్రీస్తనియు, స్త్రీకి శిరస్సు పురుషుడనియు, క్రీస్తుకు శిరస్సు దేవుడనియు మీరు తెలిసికొనవలెను. తాను ప్రార్థించేటప్పుడు లేక ప్రవచించేటప్పుడు పురుషుడు తన తలపై ముసుకు వేసికొనినయెడల దేవుని అవమానపరుస్తున్నాడు అని అపొస్తలుడు వాదించినాడు. సృష్టిలో, దేవుడు మానవుని తన స్వరూపమందు చేసినాడు (ఆది. 1:26). ఈ సృష్టికార్యము దేవునితో మానవ సంబంధమును వివరిస్తుంది. తరువాత దేవుడు స్త్రీని సృష్టించినాడు. సృష్టి క్రమమునుండి, స్త్రీ పురుషులు ఒకరితో ఒకరు స్వాభావికమైన సంబంధమును కలిగిఉంటారు అని పౌలు వాదించినాడు. తలపై ముసుకును ధరించుట ఆ స్థలములో దేవుని ద్వారా ఏర్పాటు చేయబడిన పాత్రల గౌరవమునకు గుర్తు. అదే వాస్తవమును అందించుటకు ఇతర గుర్తులు వాడబడినవి.

"పురుషుడు దేవుని మహిమ" అని అపొస్తలుడు చెప్పినప్పుడు, అతని మానసిక, భౌతిక, మరియు ఆత్మీయ స్థితి దేవుని మహిమను ప్రతిబింబిస్తున్నాయని అతడు స్పష్టముగా చెప్పినాడు. వ్యతిరేక ముగా, స్త్రీ తన భర్త యొక్క మహిమను ప్రతిబింబిస్తుంది. అపొస్తలుడు అక్కడ ఆగినాడు. స్త్రీ తన లింగముపై ఆధారపడి దేవునితో ఎక్కువ తక్కువ స్థితిగాని లేక దయగాని కలిగియున్నదని అపొస్తలుడు సూచించలేదు.

**వచనములు 8, 9.** పౌలు, **ఏలయనగా** ($\gamma\acute{\alpha}\rho$, *gar*) అను వివరణాత్మక మాటతో ప్రారంభించి, స్త్రీ తన భర్త యొక్క మహిమ అను రుజువులను తెలుపుట ప్రారంభించినాడు (11:7బి). ఆదికాండము లోని వృత్తాంతము పురుషుని ఆధిక్యతను తెలియజేస్తుంది. దేవుడు పురుషుని మొదట సృష్టించి తరువాత సాటియైన సహాయముగా అతని కొరకు స్త్రీని సృష్టించినాడు (ఆది. 2:7, 22). సృష్టి క్రమములో, పురుషుడు స్త్రీకి జీవనాధారమైయున్నాడు. కొరింథులో, సాంఘీక పద్ధతులద్వారా జరుగు సభలలో తలపై ముసుకు వేసికొనుట దేవుని సృష్టిలో పురుషుని యొక్క ఆధిక్యతకు గుర్తు.

ఆదికాండమునకు తన వినతిని కొనసాగిస్తూ, 11:9లో సృష్టి సమయములో దేవుడు ఏర్పాటుచేసిన క్రమము మరియు ఉద్దేశమునకు, తలపై ముసుకు వేసికొనుట గుర్తుగా ఉన్నదని పౌలు వివరించినాడు. తనకు సాటియైన సహాయముగా ఉండునట్లు స్త్రీ సృష్టింపబడినది, మరొక విధముగా ఉండుటకు కాదు. **మరియు స్త్రీ పురుషునికొరకే గాని పురుషుడు స్త్రీ కొరకు సృష్టింపబడలేదు** అని పౌలు వ్రాసినాడు. దేవుడు ఒకే సమయములో పురుషుని స్త్రీని సృష్టింపలేదు, లేక ఆయన స్త్రీని ముందు సృష్టింపలేదు. పురుషునికి స్త్రీకి మధ్య సంబంధమును గూర్చి సృష్టిక్రమము ఒక ప్రకటన చేసినది. ఆ కారణమునుబట్టి, బహిరంగ ఏర్పాట్లలోనికి పురుషులు స్త్రీలు కూడివచ్చినప్పుడు సాంఘీక వ్యత్యాసమును కొనసాగించుట సరైన పద్ధతి. తలమీద ముసుకు వేసికొనిన పురుషుడు (11:7) లేక తలపై ముసుకు వేసికొనని స్త్రీ (11:6) దేవుడు స్థాపించిన వ్యత్యాసమును పాటించుటలో తప్పిపోయినారు.

**వచనము 10. ఇందువలన** ($\delta\iota\grave{\alpha}\ \tau o\tilde{\upsilon}\tau o$, *dia touto*) అక్షరార్థముగా “ఈ కారణమునుబట్టి . . .” అని పౌలు చెప్పినప్పుడు, సృష్టి వృత్తాంతముపై ఆధారపడి అతని ముగింపులు తాను ఇంతకుముందు చేసిన వినతులను అనుసరించియున్నవని అతడు స్పష్టముగా సూచిస్తున్నాడు. ఇంకా అతడు ఆదికాండమునుండి తీసికొనిన విషయములు స్త్రీ పురుషునికి లోబడుటపై కేంద్రీకరించ బడినట్లు కనిపించుట లేదు. అవి కేవలము ఇద్దరి మధ్య సాంప్రదాయకమైన సాంఘీక వ్యత్యాసములకొరకు న్యాయమని కనపరచునట్లు మాత్రమే కనిపిస్తున్నాయి; అనగా, ప్రార్థించునప్పుడు లేక ప్రవచించునప్పుడు స్త్రీ తలపై ముసుకు వేసికొనవలెను మరియు పురుషుడు వేసికొనకూడదు. తలపై ముసుగు యొక్క అతని చర్చలో మొట్టమొదటి సారి ఇక్కడ, అపొస్తలుడు “అధికారము” ($\grave{\varepsilon}\xi o\upsilon\sigma\acute{\iota}\alpha$, *exousia*) అను మాటను వాడినాడు. **స్త్రీ** తన **తలపై అధికార** సూచన కలిగియుండవలెను అని NASB చెబుతుంది. NASB లో ఏటవాలు మాటలు చూచి చూడనట్లు పోవుటకు కాదు; “సూచన” అను మాట తర్జుమాదారుల ద్వారా అందించబడినది. NIV1984 లో “అధికార సూచన” అని ఉన్నది. గ్రీకు గ్రంథమును నిస్సారముగా ధృవీకరించు అధ్యయనమును RSV అవలంభించినది. “స్త్రీ తన తలపై ముసుకు ధరించవలసియున్నది.”

ఈ వాక్యభాగమును చదువు ఒక పద్ధతి, స్త్రీ “అధికారము,” క్రింద ఉన్నది అనగా పురుషుని “అధికార” యొక్క గుర్తుగా ముసుకును అర్థము చేసికొనుట. ఈ వాక్యభాగమును వ్యాఖ్యానించు మరొక పద్ధతి, స్త్రీ ద్వారా ధరించబడిన తల ముసుకు

ఆమె ప్రార్థించుటకు లేక ప్రవచించుటకు ఆమె అధికారము లేక తనపై తనకున్న అధికారమునకు గుర్తుగా ఉన్నది. సృష్టిలో మానవుని యొక్క ఆధిక్యతకు (11:8, 9) పౌలు ఫిర్యాదు మరియు తరువాతి వచనములలో "అధికారము"ను గూర్చిన అతని మెతకదనము (11:11, 12) ముందటి వ్యాఖ్యానమును బలపరుస్తుంది.

"ఇందువలన . . . అధికార సూచన స్త్రీకి [స్వంత] తలమీద ఉండవలెను" ఈ వాక్యమును చదువుటకు, ఈ విషయము వరకు కేవలము వ్యత్యాసమైయున్న దాని ఉద్దేశమునుండి ముసుకు సాంకేతిక విలువను పొందవలసియున్నది. పురుషుని ఆధిక్యతకు గుర్తుగా ముసుకును చూచుటకు బదులు, తనకుతాను చెప్పుకొను స్త్రీహక్కు యొక్క గురుతైనది. వివరణ లేకుండ అర్థములో అలాంటి ప్రాథమిక మార్పు అసంభావ్యము.

11:10లో "అధికారము" అను మాట యొక్క అపొస్తలుని ఉపయోగము సాంప్రదాయకమైనది కాదు. సాధారణముగా "అధికారము" కొంతచేయు హక్కు కలిగియుండి భావములో వాడబడినది. అయినప్పటికి, 10వ. వచనము మరియు దాని ముందున్న రెండు వచనములు లేక దానిని అనుసరించి వచ్చు రెండు వచనముల మధ్య ఏదైనా సంబంధము ఉన్నట్లయితే, తన స్వంత తలపై స్త్రీయొక్క "అధికారము" ఎలా సారాంశమైనదో అర్థము చేసికొనుట కష్టము. ఒకడు, సృష్టి యొక్క క్రమము పురుషుని "అధికారము"ను గాక పురుషుని ఆధిక్యతను తెలిపినదని చెప్పవచ్చును; అయితే ఒకసారి ఆ మాట పరిచయము చేయబడిన తరువాత, స్త్రీ తన స్వంత తలపై "అధికారము" కలిగియున్నదని చూపించుటకు పౌలు ఆదికాండమును ఉదహరించినాడని చదువరి అకస్మాత్తుగా ముగింపునకు రాలేడు. అలాంటి వ్యాఖ్యానము వెనుక, స్త్రీ పురుషులకు మధ్య సమానతకు ఒకడు ఆధునిక సున్నితత్వ మును అనుమానించుటకు నడిపించు శక్తియైయున్నది మరియు పౌలు అతని చదువరులు అర్థము చేసికొనిన భావము కాదు.

సందర్భము కర్తర్థక భావమును కోరుచుండుటవలన, అనేక తర్జుమాలు NASB చెప్పినట్లు చెప్పినవి: "స్త్రీ అధికార సూచన తన తలపై కలిగియుండవలెను." ఒక పురుషుడు స్త్రీపై ఎలాంటి "అధికారము" కలిగి యుంటాడులేక అదెలా అమలుపరచబడుతుంది అనునది ఇక్కడ పౌలుకు సంబంధములేని విషయము. పురుషులు నైతికముగానో లేక వేరొక విధముగానో స్త్రీలకంటె ఉన్నతమైనవారని అతడు చెప్పుటలేదు. ప్రకృతికి అతీతముగా ఆత్మద్వారా బలపరచ బడిన స్త్రీల గురించి పౌలు మాటలాడుచున్నాడని చదువరులు మనస్సు నందుంచుకొనవలెను. కాబట్టి ఆత్మ వారిని ప్రేరేపించు చుండగా వారు ప్రార్థించవలెను లేక ప్రవచించవలెను, అయితే వారింకా పురుషులు స్త్రీలకు మధ్యఉన్న సాంఘీక వ్యత్యాసములను అంగీ కరించినట్లు తెలియజేయుటకు వారి తలలను ముసుకుతో కప్పి యుంచవలెను.

**దేవదూతలనుబట్టి** అని పౌలు జతచేసినప్పుడు, సంఘ ఆరాధనను పరిశీలించు దేవుని సందేశకులనో లేక దూతలనో పౌలు స్పష్టముగాసూచిస్తున్నాడు.ఇంకా ప్రత్యేకముగా చెప్పుట అసాధ్యము. పౌలు తరచుగా దురాత్మ శక్తులను ఉదహరించు చుండగా, అతడు వారిని "దూతలు"అని పిలువలేదు. ఎప్పుడో ఒక సందర్భములో, ఒక

దేవదూతను చెడుకారకుడు అనగా "సాతాను దూతగా సూచించినాడు" (2 కొరింథీ. 12:7), లేక "దేవదూతల ఆరాధన" అని రెండర్థములతో ఉదహరించినాడు (కొలొస్స. 2:18). వేరే విధముగా సందర్భము కోరకపోయినట్లయితే, "దేవదూతలను" దయగల దేవుని దూతలుగా చదువరులు అర్థము చేసికొనవలెను (1 కొరింథీ. 4:9; 6:3 చూడండి).

**వచనము 11.** స్త్రీలు పంచుకొనని పురుషులు కలిగియున్న ఆత్మీయ హోదా కొరకు వాదించుటకు ఒకవేళ కొందరు వ్యక్తులు సృష్టిలో పురుషుని ఆధిక్యతను ఉపయోగించకోరుకొని యుండ వచ్చును. పౌలు దానిని అనుమతించలేదు. పురుషులు స్త్రీలు ఒకరినొకరు ప్రేరణగా ఉండవలెను, ప్రభువును మహిమపరచుటకు కలసి పనిచేయవలెను. అయితే **ప్రభువునందు స్త్రీకి వేరుగా పురుషుడు లేడు పురుషునికి వేరుగా స్త్రీ లేదు** అని పౌలు చెప్పినాడు. ఇద్దరు పాపములో తప్పిపోయినారు; ఇద్దరు దేవుని కృపచేత రక్షింపబడినారు. క్రైస్తవులు సాంఘీక సాంప్రదాయములను గౌరవించవలెనని అపొస్తలుడు కోరుకొనినాడు. అహంకారముతో పురుషుడు తన భార్యను పిల్లలను ఏలవచ్చునని అతడు ఎలాంటి విషయమును చెప్పలేదు.

**వచనము 12.** ఆదిలో, **స్త్రీ పురుషునినుండి** కలిగెను; అయితే సహజ జన్మలో, **పురుషుడు** భూమిమీదకు **స్త్రీ** ద్వారా తేబడుచున్నాడు. ఇతర లింగమును తిరస్కారముతో చూచుటకు ఏఒక్క లింగమునకు కారణము లేదు. అందరు దేవునియందు ఏకమైయున్నారు. Garland దానిని ఈ విధముగా చెప్పినాడు: "పురుషులు స్త్రీలను గూర్చిన ఈ వ్యాఖ్యానము 12:21లోని ప్రకటనకు ఉపసిద్ధాంత పోలికకు నడిపించవచ్చును: 'కన్ను చేతితో - "నీవు నాకక్కరలేదని చెప్పజాలదు."'"[15]

**వచనము 13.** కొరింథీయులు తమకు తామే సాంఘీక పద్ధతులను అర్థము చేసికొనవలెనని పౌలు విన్నవించినాడు (10:15 చూడండి). కొరింథీ సమాజములోని ఆచారము స్త్రీ ప్రార్థించునప్పుడు తన తలకు "ముసుకు లేకుండ" (ἀκατακάλυπτον, *akatakalupton*) ఉంచకూడదు. సహోదరులు తమకు తాము ఆలోచించుకొనవలెను: స్త్రీకి మనకు యొక్క ఆవసరత స్త్రీ అవసరత ప్రత్యక్షమైన రుజువు.

పురుషులు లేనప్పుడు స్త్రీలు ఆరాధనకు కూడుకొనుటను గూర్చి పౌలు మనస్సులో ఉన్న సూచన, అతడు అంశమును ప్రస్తావించు విధము, ఒకడు ఆ ఉద్దేశమును కాదనుటను కోరుతుంది. పురుషులు స్త్రీలు కూడియున్న బహిరంగ ఆరాధన పరిచర్యలో తలపై ముసుకు లేకుండ ప్రార్థించుటద్వారా, తాను నివసిస్తున్న సంస్కృతిలో నిర్వచించబడిన ఆధిక్యతను అవమాన పరుస్తున్నట్లు కొరింథు స్త్రీ తెలియజేస్తుంది.

**స్త్రీ ముసుకులేనిదై దేవుని ప్రార్థించుట తగునా?** అని పౌలు అడిగినాడు. తలకు ముసుగు వేసుకొనుట అనునది క్రమముగా ఉన్నది. ఉండవలెను. ఆ సంస్కృతిలో, బహిరంగముగా స్త్రీ పురుషులిద్దరు సభలో కనిపించినప్పుడు వారి మధ్య ప్రత్యేక వ్యత్యాసమును కాపాడుటలోని యోగ్యతకు ఆమె ప్రవర్తన సాక్ష్యమిస్తుంది. పౌలు చెప్పినదంత కేవలము స్త్రీల కొరకు చెప్పినానని ఆయన సూచించుటలేదు. పురుషులు తమ తలలకు ముసుకు వేసికొని ప్రార్థించుట లేక ప్రవచించుట అక్రమము, ఇదీ

నేపథ్యము.

**వచనములు 14, 15.** పురుషులు పొడపైన తలవెండ్రుకలు కలిగియుండుట అవమానమని **స్వభావసిద్ధముగా** ఎలా తెలిసికొన గలము? స్త్రీల జుట్టు ఎంత పొడవు పెరుగుతుందో పురుషుల జుట్టుకూడ అంత పొడవు పెరుగుతుందనునది స్పష్టము. "స్వభావసిద్ధముగా" ఎరుగుటను గూర్చి పౌలు అర్థము చేసుకొనిన ఒక పద్ధతి; లోకామోదముపై ఆధారపడి సాధారణముగా ఆ విషయము అంగీకరింపబడుటనుబట్టి ఎరుగుట. అతని దృష్టిలో, ఆధిక్యత పరిధిలో ఉన్నదంత స్వభావసిద్ధమైన బోధయై యున్నది (11:13); అవినీతికరమైన దేదైనా లేక సాంఘీకముగా అంగీకరింప బడని అభ్యాసమైనా స్వభావమునకు విరుద్ధమైనది. కొన్ని సంఘటన లలో, ఆధిక్యతకన్న ఎక్కువైనది వివాదములో ఉన్నది. ఉదాహరణ కు, రోమా. 1:26లో అపొస్తలుడు, దేవుడు నియమించిన నీతి మరియు స్త్రీలు "స్వాభావికమైన ధర్మమును విడిచి స్వాభావిక విరుద్ధమైన ధర్మమును అనుసరించుట"ను గూర్చి మాటలాడినాడు. "స్వభావసిద్ధముగా" అనునది నీతిని బోధించునది మరియు పౌలు కూడ చిరకాలముగా ఉన్న సాంఘీక ఆచారముల సహాయమునకు స్వభావము కొరకు ఫిర్యాదు చేసినాడు. ఆ సమయమునకు కొరింథీ సమాజములో, పురుషుడు జుట్టు పెంచుట అతనికి అవమానము. అలాంటి అభ్యాసము స్వభావసిద్ధమైన బోధకు వ్యతరేకమైనది, కొరింథీయులకు సంబంధించినంతవరకు అది వారి అనుభవమునకు విరుద్ధమైనది. పురుషుడు తన తలపై ముసుకు వేసికొని ప్రార్థించుట లేక ప్రవచించుట సరియైనది కాదను తన వాదమును బలపరచుటకు అపొస్తలుడు ఈ ఆచారమును వాడినాడు. స్త్రీ లేక పురుషునికి పొట్టి లేక పొడవు జుట్టును గూర్చిన ఆధిక్యతను సూచించుటకు అపొస్తలుడు అకస్మాత్తుగా క్రొత్త అంశమును తీసికొనలేదు. దానికంటె, ప్రత్యేకతనుబట్టి పురుషులు పొట్టి జుట్టు స్త్రీల పొడవు జుట్టు కలిగియుంట వీరి లక్షణమై యుందని అని పౌలు అనుకొనినాడు, కాబట్టి స్త్రీకి ముసుకు లేక కప్పు ఆధిక్యత అని ఉదహరించుటకు అతడు దానిని వాడినాడు.

పురుషుని పొడపైన జుట్టు **అతనికి అవమానమని** స్థిరముగా చెప్పుట చారిత్రక ఆసక్తియైయున్నది. వారి పొడపైన జుట్టునుబట్టి స్పార్టన్ యోధులు ప్రవేశపెట్టబడినారు; ఆచారమునకు అది విరుద్ధమవుటనుబట్టి, ప్రాచీనకాలపు నాగరిక జాతుల ఖచ్చితమైన రీతులలో నుండి వారి ఆచారము ఆసక్తిని కలిగించినది.[16] సాధారణముగా, గ్రీకు మరియు రోమా పురుషులు తమ జుట్టును పొట్టిగా ఉంచుకొనెడివారు; స్త్రీలు పొడపైన జుట్టును ధరించెడివారు. బహిరంగముగా ప్రార్థించునప్పుడు పురుషులు స్త్రీలు వారి తలలను కప్పుకొనుటను గూర్చి తన బోధకు సహాయముగా ఉండునట్లు పౌలు ఆ అభ్యాసమును వాడినాడు. **స్త్రీకి తలవెండ్రుకలు పైటచెంగుగా ఇయ్యబడెను** అని అతడు జతచేసినాడు (11:15). మూలమునకు సంబంధించినదేదైనా పురుషుడు లేక స్త్రీ యొక్క పొడవు లేక పొట్టి జుట్టును ఆమోదించదు అని అపొస్తలుడు వాదించుటలేదు.

**వచనము 16.** కొరింథీయులను మెచ్చుకొనుట ద్వారా తల కప్పుకొనుటను గూర్చి మరియు సమాజ ఆరాధనలలో వాటి సూచనలను గూర్చి పౌలు చర్చించుట ప్రారంభించినాడు (11:2). సంఘము ఆ అభ్యాసమును అనుసరించినట్లు కనబడినది

అందుకని పౌలు వారిని మెచ్చుకొనినాడు. క్రైస్తవ సమాజములలో తమ బోడి తలలతో ఆరాధించుట పురుషులకు అసౌకర్యముగా ఉన్నది కాబట్టి ప్రశ్నలు ఉత్పన్నమై యుండవచ్చును. రోమా దేవతలకు ప్రార్థించు చుండగా అన్యులుగా వారు తమ తలలను కప్పుకొని యున్నారు. ఆరాధనా సమాజములలో తలను కప్పు కొనుట పురుషునికి అనవసరమైతే, అది మాకుకూడ అనవసరమని స్త్రీలు అనుకొని యుండవచ్చును. పౌలు మాటలు సంఘ ఆచారమును బలపరచినవి మరియు వారేమి చేస్తున్నారో దానిని కొనసాగించునట్లు ఈ క్రైస్తవులు ప్రోత్సహించబడినారు.

అపొస్తలుడు మరొక వ్యాఖ్యనమును జతచేసినాడు. కొరింథీ సంఘములోని సమాధానము బలహీనమైనది. ఆరాధనలో స్త్రీ పురుషుల ప్రత్యేక పాత్రలను ఎవరైనా పట్టించుకొనకపోతే అది అపొస్తలులను మరియు ప్రతిచోట ఉన్న దేవుని సంఘములను వ్యతిరేకించినట్లవుతుందని ఆయన సహోదరులకు చెప్పినాడు. స్థిరమైన చారిత్రక ప్రభావము మరియు వారి చుట్టు ఉన్న పెద్ద పెద్ద సమాజముల ప్రభావము, వ్యక్తిగత క్రైస్తవులు మరియు వ్యక్తిగత సంఘములకు అవసరమైయున్నది. **కలహ ప్రియుడని** (φιλόνεικος, *philoneikos*) ఫిర్యాదు చేయబడిన వ్యక్తి సంఘములో ఉన్నట్లయితే, సంఘము విషాదాంత పరిణామములలోనికి నడిపింప బడుతుంది. కాబట్టి, 11:16లో పౌలు తల ముసుకులను గూర్చి ఆయన ఏమి చెప్పినాడో ఆ అభ్యాసము ప్రతి స్థలములో ఉన్న **దేవుని సంఘములన్నిటిలో** ప్రతిబింబిస్తుంది అని కొరింథీయులకు గుర్తుచేసినాడు. కొరింథులో గాని లేక మరెక్కడైనా గాని ఏ వ్యక్తి దైవిక అధికారము కలిగిన దృష్టాంతమునకు ఎదురు నిలువకూడదు (7:17 చూడండి).

కొరింథీ సంఘములో, సాంఘీక ఆచారముల ద్వారా ఆజ్ఞాపింపబడిన తల ముసుకుల వాడకము, సంఘములో స్త్రీ పురుషని క్రైస్తవ మధ్య సంబంధమును ప్రతిబింబిస్తుంది. అయినప్పటికి, ఇతర విషయములలో అసమానతలు స్పష్టమై యున్నవి. కొందరు ఇతరులకంటె ధనవంతులు; మరియు ఇతరులు గ్రీకులు, రోమీయులై యుండగా, మరి కొందరు యూదులై యున్నారు. ఉన్నతమైన హోదాలో ఉన్నవారు వారి చుట్టువున్న సంస్కృతి యొక్క సాంఘీక వ్యత్యాసములను క్రైస్తవ సమాజము లలోనికి తెచ్చుటకు మొగ్గుజూపుచున్నారు.

సంఘము సహవాస భోజనమునకు చేరివచ్చినప్పుడు హోదా వ్యత్యాసములు స్పష్టమైయున్నవి. క్రీస్తునందు, ధనవంతులు, పేదవారు; దాసులు, స్వతంత్రులు; లేక యూదులు, అన్యుల మధ్య ఏ వ్యత్యాసములు ఉండకూడదు (“గ్రీకు”; గలతీ. 3:28). భోజనములో పాలుపొందుట సమాజ చైతన్యము మరియు క్రీస్తునందు ఐక్యత సమయముకొరకు ఉద్దేశించబడినది, అయితే ఉన్నత హోదాలో ఉన్న వారు తక్కువ స్థాయిగలవారితో సహవసించుటకు తిరస్కరిస్తున్నా రు. వారి ఆహార పదార్థములు పేదలు పొందలేని అమితవ్యయము చేయు విందుభోజనములైనవి. ఈ సమస్యకు పరిష్కారము కనుగొన నుటకు పౌలు వెదకుచున్నాడు. Garland ఇలా వ్యాఖ్యానించినాడు:

> కొరింథీ సంఘములో ఒక సమస్య, సిలువ జ్ఞానముతో కలుపబడిన రోమా సాంస్కృతిక

విలువలను నానబెట్టుటయై యున్నది. పౌలు ఈ విషయమును ఉద్దేశించినాడు: గ్రీకు-రోమా సభల యొక్క విషపూరితమైన నేలనుండి కొరింథీయుల భోజనమును పెకలించి, ఇతరుల కొరకు కరుణాబలియైన క్రీస్తుయొక్క పోషింపబడు నేలలో తిరిగి నాటవలెను.[17]

సంఘము కూడివచ్చు సమయము, ఏ సమయమో, అది పోటీకి మరియు విభజనకు కారణమైనది. దానికి పౌలు దగ్గర మెచ్చుకొను మాటలు లేవు.

## కక్షలవలన అవమానము (11:17-22)

**17మీకు ఈ యాజ్ఞను ఇచ్చుచు మిమ్మును మెచ్చుకొనను. మీరుకూడి వచ్చుట యెక్కువ కీడుకేగాని యెక్కువ మేలుకు కాదు. 18మొదటి సంగతి యేమనగా, మీరు సంఘమందు కూడియున్న ప్పుడు మీలో కక్షలు కలవని వినుచున్నాను. కొంతమట్టుకు ఇది నిజమని నమ్ముచున్నాను. 19మీలో యోగ్యులైన వారెవరో కనబడు నట్లు మీలో భిన్నాభి ప్రాయము లుండక తప్పదు. 20మీరందరు కూడి వచ్చుచుండగా మీరు ప్రభువు రాత్రి భోజనము చేయుట సాధ్యము కాదు. 21ఏలయనగా, మీరు ఆ భోజనము చేయునప్పుడు ఒకనికంటె ఒకడు ముందుగా తనమట్టుకు తాను భోజనము చేయుచున్నాడు; ఇందువలన ఒకడు ఆకలిగొనును మరియొకడు మత్తుడవును. 22ఇదేమి? అన్నపానములు పుచ్చు కొనుటకు మీకు ఇండ్లు లేవా? దేవుని సంఘమును తిరస్కరించి పేదలను సిగ్గుపరచుదురా? మీతో ఏమి చెప్పుదును? దీనిని గూర్చి మిమ్మును మెచ్చుదునా? మెచ్చను.**

**వచనము 17.** ఈ వచనపు సందర్భములో, అయితే (δέ, *de*) (ఇంగ్లీషులో ఉన్నట్లు తెలుగులో ప్రత్యక్షముగా లేదు) అను సముచ్చయము విరుద్ధతను గాని లేక వ్యతిరేకతను గాని తెలుపుతూ ప్రతికూలముగా పనిచేస్తుంది. పౌలు తల ముసుకు అంశమును విడిచిపెట్టుటవలన చదువరి బలమైన మాటకొరకు ఎదురుచూచి యుండవచ్చును. తల ముసుకు మరియు విందులో పాలుపొందుట, సంఘము సమావేశమైనప్పుడు ఈ రెండు అంశములు సమయమునకు సంబంధించి ఉన్నవి ("మీరు కూడివచ్చునప్పుడు [συνέρχεσθε, *sunerchesthe*]"). తరువాత అతడు నేను మిమ్మును మెచ్చను, ఎందుకంటె సంఘము కూడియున్నప్పుడు (συνέρχεσθε, *sunerchesthe*, **కూడివచ్చుట**), **యెక్కువ కీడుకే గాని యెక్కువ మేలుకు కాదు** అని చెప్పినాడు. పౌలు పత్రికల మధ్యలో, 1 కొరింథీ. పత్రికలో ఇక్కడ మాత్రమే: సంఘు సాధారణ భోజనమును గూర్చిన అతని సంభాషణలో నాలుగు సార్లు (11:17, 20, 33, 34) మరియు భాషలతో మాటలాడుటను వినియోగించుట లేక దుర్వినియోగపరచుటను గూర్చి అతడు సహోదరులను హెచ్చరించినప్పుడు రెండుసార్లు (14:23, 26) ఈ రూపము కలిగిన క్రియ వచ్చినది. దానితో పాటు, అపొస్తలుడు 1 కొరింథీ. పత్రికలో (11:18; 14:19, 28, 35), అక్షరార్థముగా "సంఘమందు" ἐν ἐκκλησίᾳ (*en ekklēsia*) అను వాక్యభాగమును వాడినాడు, అక్కడి

భావము “కూడికలో” అని. ఇతర వాక్యభాగములు (అపొ. 20:7 వలె) వ్యక్తిగత సంఘ సమావేశములను గూర్చి సలహా ఇచ్చినవి లేక సూచించినవి, అయితే సంఘములు కూడి వచ్చినప్పుడు ఏమి చేసినవో క్రొత్త నిబంధన అదనపు వివరములను ఇవ్వలేదు.

విగ్రహములకు మాంసమును అర్పించుటను గూర్చి చర్చించినప్పుడు ప్రభువు రాత్రి భోజనమును ఇంతకుముందే సూచించినాడు (10:16-22). అతడు సహవాస భోజన సందర్భములో, ఈ అంశమును మరల ఇక్కడ పరిచయము చేసినాడు. 10వ అధ్యాయములో అపొస్తలుడు, విగ్రహ సంబంధ విందులలో కూర్చొని వాటికి అర్పించిన విందులో పాలుపొందుటకు విరోధముగా అతడు వారిని హెచ్చరించుచుండగా ప్రభువు భోజనమును సూచించినాడు. 11వ అధ్యాయములో క్రీస్తు నిస్వార్థతను, రొట్టె మరియు పాత్రలో సాదృశ్యముగా పాలుపొందునప్పుడు అతని చదువరుల సహపంక్తి భోజనములలో ప్రదర్శింపబడిన స్వార్థపరతకు వ్యతిరిక్తముగా చూపినాడు.

కొరింథులో అభ్యసిస్తున్న సాధారణ భోజన కార్యక్రమము ఐక్యతకు కాక విభజనను ముందుకు తీసికొని పోతుందనునది అతని వాదములో భాగమైయున్నది, ప్రభువు, రాత్రి భోజనమును ఏర్పాటు చేయుటలో అపొస్తలుని సింహావలోకనమది.

**వచనములు 18, 19. కూడివచ్చుట** అను క్రియను తిరిగి చెప్పుట ద్వారా, వారములో మొదటి రోజున (అపొ. 20:7; 1 కొరింథీ. 16:2 చూడండి) **సంఘముగా** (*en ekklēsia*) క్రైస్తవులు సమావేశమవుటను చూపించుటద్వారా పౌలు ఇంతకుముందు దానిని స్పష్టముగా చెప్పియున్నాడు. ఆ రోజునే అపొస్తలులు ప్రభువు సమాధి ఖాళీగా ఉండటము కనుగొనినారు (మత్తయి 28:1; మార్కు 16:2; లూకా 24:1; యోహాను 20:1).

క్రొత్తనిబంధనలో, “ప్రభువు దినము” (2 థెస్స. 2:2; 2 పేతురు 3:10; 1 కొరింథీ. 1:8 చూడండి) అనునది ప్రకటన 1:10లో ఉన్న “ప్రభువు దినము” లాంటిది కాదు. తమకు తామే అను గ్రీకు వాక్యభాగములు వేరైనవి. ఇంతకుముందు చెప్పబడినది (ἡ ἡμέρα τοῦ κυρίου, *hē hēmera tou kuriou*) పాతనిబంధన ప్రవక్తలనుండి అరువు తెచ్చుకొనబడినది. అది యుగ అంతమును సూచిస్తుంది, తీర్పు కొరకు ప్రభువు రెండవసారి కనబడునప్పుడు వచ్చు దినమది (హెబ్రీ. 9:28, 29; 2 కొరింథీ. 5:10). “ప్రభువు దినము” (ἡ κυριακὴ ἡμέρα, *hē kuriakē hēmera*), మరొకప్రక్క, క్రైస్తవులు సమావేశమైనప్పుడు, వారములో మొదటి రోజును సూచిస్తుంది. ప్రకటన 1:10లో ఈ వాక్యభాగము ఒక్కసారే కనిపించినది; అయితే అపొస్తలుడు “ప్రభువు (యొక్క)” (κυριακός, *kuriakos*) అనుఅదే క్రియా విశేషమును 1 కొరింథీ. 11:20లో ప్రభువు భోజనముకొరకు వాడినాడు.

పౌలు, అపొల్లోలాంటి వేరే వేరు బోధకుల యెడల రాజభక్తిని చూపించుటపై ఆధారపడిన విభజనలనుబట్టి ఈ క్రైస్తవులను గద్దించుట ద్వారా పౌలు పత్రికను ప్రారంభించినాడు (1:10-15). కొరింథు సంఘములోని ఇతర విభజనలు వర్గ చైతన్యమును బట్టి వృద్ధిచెందినవి. ఈ వర్గ విభజనలు వేరు వేరు పద్ధతులలో వారిని ప్రత్యేకపరచినవి, సంఘము సమాజ విందుకు కూడి వచ్చినప్పుడు అవి స్పష్టముగా కనిపించినవి.

పంచుకొనుటకు తిరస్కరించు స్వార్థపరుల కంటె ఎక్కువ 11:17-22లో పౌలు సంబోధించిన విభజనలను తెలియజేయుటకు Gerd Theissen బలవంతపెట్టు రుజువులను ఇచ్చినాడు.[18] సంఘము కూడుకొనుటకు స్థలమును సమకూర్చిన క్రైస్తవులు సాధన వస్తువులు మరియు ఉన్నతమైన సాంఘీక హోదా కలిగియున్నారు. వారు తమ భోజనములను చేయునప్పుడు సంఘములోని హీనవర్గీముల నుండి వారిని వారు వేరుచేసికొనెడివారు. వారు కోరుకొన్నప్పుడు ఎంత ఆడంబరముగా చేయవలెనంటె అంత ఆడంబరముగా భోజనము చేసెడివారు. విశాల సంస్కృతిలో అనుమతిగా తీసికొనబడిన వర్గ ప్రత్యేకతలను సంఘము ఆలింగనము చేసికొనినది, అయితే అవి దేవుని కృపవలన విమోచింపబడినవారి సహవాసమునకు విషపూరితమైనవి.

కొరింథులో సాంఘీక విభజనలకు వేదికనందించిన సాధారణ భోజనము, ప్రభువు రాత్రి భోజనముతో సమానమైనది కాదు. ఆ మర్యాదనుండి వేరుపడి, కొరింథులోని విశ్వాసులు ప్రభువు రాత్రి భోజనమునకు ముందో లేక వెనుకో సమాజ విందులో పాలుపొందేవారు.[19] ఈ భోజనము ఐక్యతకొరకు ఉద్దేశించబడినది అయితే అది విభజనకు చిహ్నమైనది. వారు ధనవంతులు పేదవారని ప్రత్యేకపరచుకొనుట ద్వారా క్రీస్తు శరీరము ద్వారా చెప్పుకొనబడిన ఐక్యతను అబద్ధము చేస్తున్నారు. బహుశా ఇతర విభజనలను గూర్చి చెప్పినవారి ద్వారానే ఈ సంఘకుటుంబ భోజనములను అనుసరించి వచ్చిన కక్షలను గూర్చికూడ పౌలు వినియుండవచ్చును. కొరింథీయుల అభ్యాసము ఎంతగా ఉన్నదో అంత సహింపరానిదిగా ఉన్నది, ఈ విషయమును ఇంకా ముందుకు చర్చించకముందు, వారు చెప్పిన దానిని **కొంతమట్టుకు** మాత్రమే నమ్ముతున్నానని చెప్పుటద్వారా అపొస్తలుడు మృదువుగా తప్పు మోపినాడు.

అపొస్తలుడు, క్రైస్తవులు వారిలో వారు పైపై ప్రత్యేకతలు చేయుటద్వారా సంభవించిన విభజనలను మెచ్చుకొనుట, 1:10లో అతడు అర్థించిన ఐక్యత యొక్క వెలుగులో పౌలుకు అవి శీలములో లేనివిగా ఉన్నవి. **మీలో కక్షలు కలవని** అను సందర్భమును జాగ్రత్తగా పరీక్షించవలసియున్నది. మొదటి చూపులో, 11:19 సహజముగా ప్రక్కనున్నట్లు కనిపిస్తుంది; అది 11:18లో అనైక్యతను గద్దించు సూచనను విలువైనదిగా చేయవలెనని పౌలు అనుకొనినట్లు కనిపిస్తుంది. ఆ విధానములో పౌలు దానిని మెచ్చుకొనినాడు. కనీసము కొన్ని పరిస్థితులలో "కక్షలు" ఉన్నవి. 1:10 మరియు 11:18ని ఆలోచించుట, అతడు దేనినైతే వేగముగా తిరస్కరించినాడో దానిని ఏ పరిస్థితులలోనైనా మెచ్చుకొనుటకు అపొస్తలుడు ఎందుకు మరొక సంగతివైపు తిరిగినాడు? 11:19 చదువుటకు ఇంకా మంచి మార్గము ఉండి ఉంటుంది. "కొంతమట్టుకు ఇది నిజమని నమ్ముచున్నాను," అను 11:18లోని మాట చివరి దశను, ఈ వచనము పొడిగించునదై యుండవచ్చును.

సంఘము సమాజ విందులో పాలుపొందినప్పుడు భక్తిలేని విభజనలయొక్క నివేదికలను పౌలు కొంతమట్టుకు నమ్మినాడు. దేవుడు సంఘమును మలచుచున్నట్టు అతడు చూడగలిగినాడు; యేసు వారికి బోధించినట్లు కొరింథీ విశ్వాసులు జీవించగలరో లేదో అని పౌలు వారి విభజనను పరీక్షిస్తున్నాడు. **యోగ్యులైనవారెవరో కనబడునట్లు**

విభేదములు పైకి వచ్చుట అవసరమైయున్నది. సంఘములో విభజన వాతావరణమునకు కొరంథులోని క్రైస్తవు లందరు సమాన బాధ్యత కలిగినవారు కారు. వారి అభివృద్ధిని ఆడంబరముగా ప్రదర్శించువారు విభజనకు కారణము (11:27 చూడండి). కక్షలుగల మనస్సులను వారు ప్రదర్శించుచుండగా వారు తిని త్రాగుచున్నప్పుడు, వారు వారి మీదకు మరియు క్రీస్తు శరీరమంతటి మీదకు దేవుని తీర్పును తెచ్చుకొనుచున్నారు (11:29). అయోగ్యమైన విధానములో తిని, త్రాగుటద్వారా, వారు శరీర ఐక్యతను పాడుజేస్తున్నారు. క్రైస్తవ జీవితమునకు ప్రమాణముగా, కొంచెమైనా వ్యతిరేకతలేకుండ, సంఘమంతయు సాంఘీక ఔన్నత్యము యొక్క స్వాతిశయమును అంగీకరించుచున్నది.

కొరింథీయులు, వారిలో వారు అభివృద్ధి చెందుచున్నప్పుడు అభ్యసిస్తున్న అలాంటి విభజనలు, భక్తికి లేక పరిశుద్ధతకు సంబంధములేని వ్యక్తిగత కార్యక్రమములలోనికి వారిని వారు విభజించుకొనునట్లు చేస్తున్నాయి. అది గర్వము మరియు స్వార్థముతో మాత్రమే సంబంధము కలిగియున్నది. ఇక్కడ మాటలాడబడిన విభజనలు 1 నుండి 3 అధ్యాయములలో ఉన్న అదే బలము ద్వారా నడిపింపబడినవి కావు. గర్వముతో మరియు యోగ్యతను చూపించుకొను వైఖరితో పుట్టిన, మరియు సహోదరి సహోదరుల మధ్య ఆటంకములను సృష్టించుని అట్టి విభజనలే.

**వచనము 20.** ఈ వచనములో మాత్రమే **ప్రభువు రాత్రి భోజనము** అను వాక్యభాగము కనిపిస్తుంది. ఆరాధనను సూచించుటకు గ్రీకు (ఒక అక్షరము లేదా షష్టి విభక్తి ప్రత్యయం లోపించినట్లు సూచించే చిహ్నం, ') ఇట్టి గురుతును (apostrophe) వాడలేదు, "ప్రభువు యొక్క" τοῦ κυρίου (*tou kuriou*) అనుమాటకు ఒకడు షష్టి విభక్తి చూచుటకు ఎదురుచూడవచ్చును; అయితే పౌలు అరుదైన క్రియా విశేషణమును κυριακός (*kuriakos*) వాడినాడు, అర్థము "ప్రభువుకు సంబంధించినది."[20] క్రొత్తనిబంధనలో ఈ క్రియా విశేషణము వాడబడిన మరియొక స్థలము ప్రకటన 1:10యై యున్నది, వాక్యభాగము "ప్రభువు దినము" అని తర్జుమా చేయబడినది. "ప్రభువుకు సంబంధించినది" అను అర్థముగల క్రియా విశేషణమును "భోజనము" మరియు "దినము" అను రెండు మాటలకు ముందు వాడుట, ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందుట మరియు వారములో మొదటి రోజున సంఘముగా కూడుటకు క్రీస్తువైపు మారినవారికి పౌలు బోధించిన పద్ధతిని ఉదహరిస్తుంది. ఈ రెండు విషయములు, దినము మరియు భోజనము, ప్రత్యేకముగా ప్రభువునకు సంబంధించినవి. సంస్కరణ మరియు జ్ఞాపకార్థము ప్రతివారి హృదయమునందు ఉండవలెను. అనేక తర్జుమాలలో పట్టించుకొనని ఒక వాక్యభాగమును పౌలు వాడినాడు (ἐπὶ τὸ αὐτὸ, *epi to auto*) "కూడి లేక సహితముగా" అని దాని అర్థము. ఈ వాక్యభాగము, అపొస్తలుల కార్యములు ముందటి అధ్యాయములలో సర్వసాధారణమైనది (1:15; 2:1, 44 చూడండి), అది క్రైస్తవ్యము యొక్క మతస్వభావమును నొక్కి చెబుతుంది. సంఘము కూడివచ్చుట మరియు ప్రభువు రాత్రి భోజనములో సంఘము యొక్క సాధారణ ఒప్పుకోలు, ప్రతి క్రైస్తవుని సంబంధమును, వంతును, మరియు దేవుని కుడి పార్శ్వమున కూర్చొనియున్న పరలోకపు క్రీస్తుతో సహవాసమును ప్రభువు దినము నిర్వచిస్తుంది

(10:16; హెబ్రీ. 10:12 చూడండి). భోజనము మరియు దినము కలసి వెళ్ళినవి; అవి ప్రభువు యొక్క శ్రమలను మరియు మరణముపై ఆయన విజయమును మనస్సునకు తెచ్చినవి. అవి ఒప్పుకోలును, జీవిత మాదిరిని మరియు సహ వాసమును కలిపి తెచ్చుటకు ప్రాథమిక సూత్రములైనవి.

**వచనము 21.** కొరింథులో ప్రభువు రాత్రి భోజనము కేవలము ఒక మతాచారముగా మారుట స్పష్టమైయున్నది. సంఘము ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందు విధానము ప్రాముఖ్యము కాదనుకొనుచున్నట్లు కనిపిస్తుంది. "మీరు ప్రవర్తించు విధానములో మీ ఆచారములలో ప్రభువునకు ఏ భాగములేదు. ప్రభువు రాత్రి భోజనమని మీరు పిలుచునది ఆయనకు మహిమను తీసికొనిరాదు" అని పౌలు వాస్తవముగా చెప్పినాడు.

పౌలు రెండు వేరువేరు విషయములను చర్చించుచున్నాడు. 11:21లో ప్రభువు రాత్రి భోజనము, పంచుకొనుటకు సంబంధించిన సంఘ అభ్యాసము మరియు ఆరాధన, దానిలో ప్రతిఒక్కరు తన స్వంత **భోజనమును** గూర్చి సంబంధముగల సహవాస భోజనము రెండింటిని గూర్చి పౌలు మాటలాడినాడు.[21] సాంఘీక-ఆర్థిక స్థాయిలపై ఆధారపడి ప్రత్యేకతలను చేయు, క్రైస్తవులు పాటించు సాధారణ భోజన విధానము, ప్రభువు రాత్రి భోజనము తీసికొనుటలో ఏకత్వ చిహ్నమైన ఒక్క శరీరమని వారు చెప్పుకొను దానిని అబద్ధము చేస్తున్నది. చేరియున్న వైఖరులపట్ల భేదము చూపుచు, రెండింటిని చర్చించుటలో అపొస్తలుడు స్వేచ్ఛగా కదిలినాడు. కొందరు మత్తుగా ఉండగా, ఇతరులు ఆకలి తీరకుండానే భోజనమును ముగించవలసి వస్తుంది. పౌలు మాటలలోని భావము వారి అభ్యాసము శరీర ఐక్యతను భయంకరముగా కాదనుటయై యున్న దని ప్రకటిస్తుంది.

పౌలు హెచ్చరికలను వివరించుటలో మంచి పద్ధతి, ప్రాథమిక విభజన ధనవంతులు మరియు పేదవారికి మధ్య అని ముగింపునకు వచ్చుటలో Wayne A. Meeks బహుశా సరైయుండవచ్చును.[22] సమాజ విందు సమయములో, ధనవంతులు వారి హోదాను కనుబరచు ఆడంబర రుజువులతో పేదలను అణచుచున్నారు. ప్రభువు రాత్రి భోజనములో, వారికి వారు విశ్వాసులమని చెప్పుకొను కొంరిథులోని క్రైస్తవులు దేవునియెదుట అందరు సమానమై యున్నారు. సాధారణ భోజన సమయములో, సంపన్నులు, లేనివారికి మరియు వారికి మధ్యలో స్పష్టముగా భౌతిక దూరమును ఉంచుతున్నారు; తోటి క్రైస్తవులతో సంబంధము లేకుండ, వారు ఎప్పుడు సంతోషపడతారో అప్పుడు తిని త్రాగుచున్నారు (11:33 చూడండి).

**వచనము 22.** ఈ భాగమును కుండలీకరణములో ఉంచుట నేను మిమ్మును **మెచ్చను** అను ఉద్దేశమైయున్నది (11:17 చూడండి). ఈ ప్రకటన ప్రభువు రాత్రి భోజనము ఎలా నియమించబడినదను పౌలు వృత్తాంతముయొక్క ప్రకటన (11:23-26). దానికది ముగింపు లేనిది. సాధారణ భోజన సమయములో సాంఘీక విభజనను గూర్చి అపొస్తలుని సంబంధమైయున్నది. కక్షలు ప్రభువు ఆజ్ఞాపించిన ఏకత్వమును కాదంటాయి.

# ప్రభువు రాత్రి భోజనము (11:23-34)

క్రొత్తనిబంధన చదువరులు నాలుగు సువార్తల వృత్తాంతమును చదువుట ముగించిన తరువాత, తరువాతి ప్రతులలో ఉపమాన ములు మరియు యేసు కార్యములకు సంబంధించిన వరుస సూచన లను కనుగొనుటకు ఎదురు చూడవచ్చును. అయితే, ప్రభువు జీవితము మరియు పరిచర్యను గూర్చి అపొస్తలుల కార్యములు, పత్రికలు మరియు ప్రకటన చాలా తక్కువగా మాటలాడ తాయి. ఆయన మరణము, ఆయన పునరుత్థానము మరియు ఆయన వాగ్దానము చేసిన రెండవ రాకడపై తీవ్రత ఉంటుంది. ప్రభువు చేసిన ప్రకటనలను పౌలు అప్పుడప్పుడు ఉపయోగించెడి వాడు (1 కొరింథీ. 7:10; 9:14), అయితే ప్రభువు రాత్రి భోజనమునకు పోల్చదగిన ఏ విషయము అయన పత్రికలలో ఎక్కడ కనిపించదు.

ప్రభువు రాత్రి భోజనములో, దేవుడు తన కృపను తెలియజేసి, తన శక్తిని అందిస్తున్నాడు. క్రైస్తవ విశ్వాసముయొక్క ప్రాముఖ్యమైన సంఘటనగా రొట్టెను, పాత్రను మన మనస్సులలోనికి చేర్చుకొన వలెను. అది జ్ఞాపకార్థమైది మరియు అంతకంటె ఎక్కువైనది. పాత్రలో పాలు పంచుకొనుట లేక క్రీస్తు రక్తము కొరకైనదిగా తీసికొనుట మరియు రొట్టెను పంచుకొనుట లేక ప్రభువు శరీరమునకొరకైనదిగా తీసుకొనుట తీసికొనుట పౌలు పత్రికలో మనము ఇంతకుముందే చూచియున్నాము (10:16).

## ప్రభువు రాత్రి భోజన నియమాకము (11:23-26)

**[23]నేను మీకు అప్పగించిన దానిని ప్రభువువలన పొందితిని. ప్రభువైన యేసు తాను అప్పగింపబడిన రాత్రి యొక రొట్టెను ఎత్తుకొని కృతజ్ఞాతాస్తుతులు చెల్లించి [24]దానిని విరిచి - ఇది మీకొరకైన నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసికొనటకై దీనిని చేయుడని చెప్పెను. [25]ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొని - ఈ పాత్ర నా రక్తమువలననైన క్రొత్తనిబంధన; మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను. [26]మీరు ఈ రొట్టెను తిని, ఈ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు.**

**వచనములు 23-25.** వ్యతిరేకత మధ్యలో, అతడు ప్రకటించిన సువార్తను గూర్చి పౌలు చెప్పినాడు, “మనుష్యునివలన దానిని నేను పొందలేదు, నా కెవడును దాని బోధింపనులేదు గాని యేసు క్రీస్తు బయలుపరచుటవలననే అది నాకు లభించెను” (గలతీ. 1:12). తన అధికారమునుబట్టి ఏ మనుష్యునికి గాని లేక యెరూషలేములో ఉన్న అపొస్తులులకు గాని ఋణపడియున్నట్లు అపొస్తలుడు చెప్పలేదు. అదే సమయములో, అతనికన్న ముందున్న అపొస్తలుల నుండి అందించబడిన పారంపర్యములను అతడు కొట్టివేయలేదు (2:2), లేక క్రైస్తవ పారంపర్యములను తేలికగా తీసికొమ్మని అతడు విశ్వాసులకు బోధించలేదు (2 థెస్స. 2:15). క్రైస్తవులకు **అప్పగించిన దానిని ప్రభువువలన పొందితినని** పౌలు దృఢముగా చెప్పినప్పుడు, బహుశా అతడు ప్రభువువలన తాను స్వతంత్రమైన బయలుపాటు పొందినానని

చెప్పుకొనుట లేదు. తాను ప్రభువునుండి పొందిన బయలుపాటు తనకన్న ముందున్న అపొస్తలులు మరియు ప్రవక్తల ద్వారా వచ్చినదే, వారు సువార్త యొక్క ప్రాథమిక సంగతుల ను ఆత్మ ప్రభావితులై అధికార పూర్వకముగా మాటలాడి నారు. వారు ప్రభువు రాత్రి భోజనము తీసికొను విధానములో కొరింథీయులను సరిచేయుట కంటె ఎక్కువ చేయవలెనని పౌలు అనుకొనినాడు. సాధారణ భోజనమును అనుసరించి వచ్చిన జ్ఞాపకార్థ భోజనము యొక్క చిక్కులను విడదీయుట అతని ఒక ఆలోచన.

అతడు మొదట వచ్చిన సమయములోనే ప్రభువు రాత్రి భోజనమును పాటించవలెనని అపొస్తలుడు కొరింథీయులకు బోధించి యుండవచ్చును (అపొ. 18:1-11). అతడు సంఘములను ఎక్కడెక్కడ నాటినాడో అక్కడ క్రైస్తవులు ప్రభువు దినమున కూడుకొని ప్రభువు రాత్రి భోజనమును పాటించవలెనని పౌలు కచ్చితముగా ఆజ్ఞాపించియుంటాడు. ఇతర సువార్త సేవకులతో కలసి పౌలు **ప్రభువైన యేసు తాను అప్పగింపబడిన రాత్రి** రొట్టెను ఎలా తీసికొనినాడో క్రొత్త క్రైస్తవులకు చెప్పిఉంటాడు. క్రైస్తవులు రొట్టె విరచినప్పుడు మరియు పాత్రలోనిది త్రాగినప్పుడు వారు యేసు బలిని జ్ఞాపకము చేసికొనియుండి ఉంటారు.

యేసు రొట్టె విరచినప్పుడు ఆయన **కృతజ్ఞతాస్తుతులు చెల్లించి** (εὐχαριστήσας, *eucharistēsas*) అను మాటలను పౌలు లూకా మాత్రమే వాడినారు.[23] అర్థము అంత వ్యత్యాసముగా లేనప్పటికి, మత్తయి 26:28 మరియు మార్కు 14:22 ఆయన యొక రొట్టెను పట్టుకొని "ఆశీర్వాదించి" అని సూచించినాయి. సమావేశములో ఒక క్రైస్తవుడు తోటి విశ్వాసులతో కలిసి రొట్టె తీసికొనుచున్నప్పుడు, అతడు ప్రభువు శరీరమును పంచుకొను చున్నాడు.

కొన్ని మతగుంపులు, విశ్వాసులు దానిని తినునప్పుడు అది అక్షరార్థముగా క్రీస్తు శరీరమవుతుందని ప్రభువు రాత్రి భోజనమును గూర్చి "వేరొక పదార్థముగా మారుట" (transubstantiation) అను బోధను చేస్తున్నాయి. దానికి విరుద్ధముగా, యేసు **ఇది మీకొరకైన నా శరీరము** అని చెప్పినాడు, అదే విధముగా ఆయన మరొక సందర్భములో, "నేను నిజమైన ద్రాక్షవల్లిని" అని చెప్పినాడు (యోహాను 15:1). యేసు అలంకారూపముగా ద్రాక్షవల్లి అయినట్లు యేసు శరీరము సాదృశ్యరూపముగా మరియు ఆత్మీయముగా, రొట్టెగా సూచించబడినది.

రొట్టె, పాత్ర సాధనముల ద్వారా, యేసు తన ప్రజల తరుపున మరణించినాడని విశ్వాసులు తమ ఉమ్మడి విశ్వాసమును ఆయనపై చూపుతారు. ప్రభువు రాత్రి భోజనము తీసికొనుట జ్ఞాపకార్థమైనది; అది పంచుకొనుటయై యున్నది. రొట్టె మరియు పాత్రలో పాలుపొందుట ద్వారా విశ్వాసులు ఒకరితో ఒకరు మరియు సమూహముగా ప్రభువుతో పాలుపొందుతారు. భోజనము ద్వారా, విశ్వాసులు వారి విశ్వాసమును నూతన పరచుకొంటారు మరియు పైనుండి శక్తిని పొందుతారు. ప్రభువు రాత్రి భోజనము జ్ఞాపకార్థముగా చేయునది, అయితే అది జ్ఞాపకార్థము కాదు.

వారము తరువాత వారము, విశ్వాసుల మనస్సులు సిలువపై కేంద్రీకరింపబడతాయి. రెండు వచనములలో, వర్తమాన కాలము, జ్ఞాపకార్థమును కొనసాగించుట మరియు రక్షకుని మరణములో పాలుపొందుటను సూచిస్తుంది. ఐదవ

శతాబ్ధములో, అగస్టీన్ (Augustine) వ్రాసిన లాటిన్ (Latin) ప్రకటన ఇలా తర్జుమా చేయబడినది, "నేను నీలోనికి మార్పుచెందను, అయితే నీవు నాలోనికి మార్పుచెందుతావు."[24] Augustine వేరొక పదార్ధముగా మారుట (transubstantiation) లాంటిదానిని తన మనస్సులో కలిగియున్నట్లయితే, విశ్వాసులు క్రీస్తులా అవుటకు ప్రభువు రాత్రి భోజనము ద్వారా వారిని బలపరచుటకు దేవుడు పనిచేస్తాడని ఒప్పింపబడిటలో అతడు సరిగానే ఉన్నాడు. ప్రజలు భౌతిక ఆహారము తిన్నప్పుడు, అది పోషించుచున్నది కాబట్టి వారిని మారుస్తుంది; ఒకడు ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందినప్పుడు, మార్పు వ్యత్యాసమైనది. రొట్టె మరియు పాత్ర తీసికొనుట ద్వారా, ఆరాధకుడు క్రీస్తులో పాలుపొందుతాడు మరియు భాగస్వాముల విశ్వాసము పనిచేస్తుంది, అతడు ఆమె యేసులా మారుతారు.

**నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడి** అను మాటలకు సాధ్యమైన కనీస అర్ధములు రెండు ఉన్నాయి, పౌలు ప్రభువు రాత్రి భోజనమును సూచించుటకు వాటిని వాడినాడు. వారు రక్షింపబడుటకు ఆయన వారికొరకు చెల్లించిన మూల్యమును జ్ఞాపకము చేసికొమ్మని ఒకవేళ యేసే పాలుపొందువారిని పిలుస్తు ఉండవచ్చును. అలాగైతే, కృతజ్ఞతకు జ్ఞాపకము చేసికొనుట రక్తసంబంధమై యుంటుంది. ఇతర సాధ్యత, ప్రభువు రాత్రి భోజనమును చేయు క్రైస్తవులు సిలువపై ఆయన బలిని ఆలోచించుటకు దేవునికి విజ్ఞాపనచేయుట, సిలువను "జ్ఞాపకము చేసికొనుటకు" మరియు వారి అపరాధభారమును తీసివేయుటకు ఆయనను అడుగుట అని యేసు ఉద్దేశమై యుండవచ్చును. కొరింథీయులు ప్రభువు రాత్రి భోజనమును తీసికొను విధానము ప్రశ్నింపబడుతుందని సందర్భము సూచిస్తుంది. క్రైస్తవులుగా, యేసు మనలను రక్షించుట కొరకు చెల్లించిన మూల్యముపై మనము ప్రతిబింబించవలెను. వారము వారము మనము సిలువవైపు వెనుకకు ఆలోచించవలెను.

యేసు రక్తము చిందించుటద్వారా దేవుడు తన ప్రజలతో **క్రొత్తనిబంధన**లోనికి ప్రవేశిస్తున్నాడు. క్రొత్తనిబంధన అనగా మోషే ద్వారా ఇశ్రాయేలీయులతో దేవుడు చేసిన పాతనిబంధన నుండి వేరుచేయబడినది. మత్తయి 26:28 మరియు మార్కు 14:24, పాత్ర "నా రక్తమువలనైన క్రొత్తనిబంధన" అని పిలువబడినది. లూకా 22:20, "ఈ గిన్నె మీ కొరకు చిందింపబడుచున్న నా రక్తమువలనైన క్రొత్తనిబంధన" అని చెప్పుచున్నది. పౌలు వాక్యనిర్మాణము లూకాకు బాగా పోలికెగా ఉన్నది, అయితే 1 కొరింథీయులకు మాత్రమే ఆ పాత్రను సమీపిస్తూఉండగా, **మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడి** అను ప్రకటన కలిగియున్నది. స్థూల పరిశీలనను తెలిపే (Synoptic) సువార్తలలో, ఈ మాటలు రొట్టె విరచిన తరువాత వస్తాయి, పాత్రను దీవించుట కాదు.

ఒక వ్యక్తి తన్నుతాను లేక తాను ప్రేమించిన వారి జీవితముల కొరకు సమర్పించుకొనుటకు గాయములనుండి ప్రవహించుచున్న రక్తము కొంతమట్టుకు బలమైన దృశ్యముగా ఉంటుంది. చిందింప బడిన రక్తముయొక్క పవిత్రత పాతనిబంధనలో లోతుగా నాట బడినది. దేవుడు నోవహుతో నిబంధన చేసినప్పుడు, "అయినను మాంసమును దాని రక్తముతో మీరు తినకూడదు; రక్తమే దాని ప్రాణము"

అని ఆయన ఆజ్ఞాపించినాడు (ఆది. 9:4). మోషే "యెహోవా మాటలన్నియు వ్రాసి" (నిర్గమ. 24:4)న తరువాత ఆయన కోడెలను బలిఇచ్చునట్లు ఆజ్ఞాపించినాడు. అతడు తరువాత "నిబంధన గ్రంథము తీసికొని ప్రజలకు వినిపింపగా" అప్పుడు మోషే రక్తమును తీసికొని ప్రజలమీద ప్రోక్షించెను. "యెహోవా మీతో చేసిన నిబంధన రక్తము ఇదే అని ప్రజలతో చెప్పెను" (నిర్గమ. 24:7, 8). హెబ్రీ గ్రంథకర్త దానిని ఒక సామెతగా తీసికొని ". . . రక్తము చిందింపబడకుండ పాపక్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును" (హెబ్రీ. 9:22) అని చెప్పినాడు. చిందింపబడిన యేసు రక్తము వెంటనే ఆయన ప్రేమకు మరియు కొంతమట్టుకు ఆయన బలికి సాక్ష్యముగా ఉన్నది. పాపక్షమాపణ, నిరీక్షణ, సహవాసము మరియు శక్తిపొందుటకు క్రైస్తవులలో అది ఒక నిరంతర గుర్తుగా ఉన్నది.

దేవుడు తన ప్రజలతో నిబంధన సంబంధములో ప్రవేశించుట పాతనిబంధన ఉద్దేశములలో యోచించదగిన మరియు అతి ప్రియమైన ఉద్దేశము. నిబంధన (בְּרִית, *b^e^rith*, "covenant") అని సూచించు హెబ్రీ మాట రెండు లేక అంతకంటె ఎక్కువ గుంపుల మధ్య ఒప్పంధమును సూచిస్తుంది, అయితే కచ్చితముగా సమానులమధ్య ఒప్పందము కాదు. కూశశలో పతీఙ్ట అనునది διαθήκη (*diathēkē*, "covenant") నిబంధనను సమర్పించినది మరియు అక్కడనుండి క్రొత్తనిబంధనలో పనిచేయు మాట ప్రారంభమైనది. దేవుడు నోవహుతో (ఆది. 9:9), అబ్రాహాముతో (ఆది. 15:18), ఇశ్రాయేలీయులతో (నిర్గమ. 34:27), మరియు దావీదుతో (2 సమూయేలు 23:5) నిబంధనలు చేసినాడు. మానవ హృదయములపై వ్రాయబడిన "క్రొత్తనిబంధన" ద్వారా దేవుడు తన ప్రజలతో చేసిన వేరువేరు నిబంధనలు మార్చబడతాయని యిర్మీయా ముందుగానే ప్రవచించినాడు (యిర్మీయా 31:31-34; హెబ్రీ. 8:7-13 చూడండి). యేసు పాత్రను పట్టుకొని "ఇది నా రక్తమువలనైన క్రొత్తనిబంధన" అని చెప్పినప్పుడు, దేవుడు తన స్వంత బయలుపాటు యొక్క దీర్ఘచరిత్రను చిత్రిస్తున్నాడు. ఆయన తరువాత క్రైస్తవులు కృపవలనైన దేవుని క్రొత్తనిబంధనకు వారసులని ప్రకటిస్తున్నాడు (2 కొరింథీ. 3:6).

**వచనము 26.** ప్రభువు రాత్రి భోజనము, జ్ఞాపకము చేసికొనుటలో మరియు సహోదరుల మధ్య పంచుకొనుటలో వెనుకకు చూచుటతో పాటు, అది ప్రభువు తిరిగి వచ్చుటకొరకు ముందుకు కూడ చూస్తుంది. భోజనము చేయుటద్వారా క్రైస్తవులు, **ప్రభువు వచ్చు వరకు ఆయన మరణమును ప్రకటించుదురు.** కొరింథీయులు, వారు రొట్టె తిని పాత్రలోనిది త్రాగునప్పుడు ప్రభువు మరణించినాడని తిరిగి మరల వస్తాడని వారిలో వారు జ్ఞాపకము చేసికొనుటలో అక్షరార్ధ మరియు మౌఖిక పద్ధతినిఉపయోగించి ఉంటారు; అయితే బహుశా పౌలు అలంకారముగా "ప్రకటించుట"ను ఉద్దేశించిఉంటాడు. అనగా, తిని త్రాగు చర్యలో, నేడు ప్రభువు రాత్రి భోజనమును పాటించు అనేకులవలె, ఈ క్రైస్తవులు ఆయన బలి మరణమును మరియు క్రీస్తు మరల వస్తాడను వారి విశ్వాసమును సాదృశ్యముగా గుర్తించి ఉంటారు.

## ప్రభువు రాత్రి భోజనమును పాటించుట (11:27-34)

**[27]కాబట్టి యెవడు అయోగ్యముగా ప్రభువుయొక్క రొట్టెను తినునో, లేక ఆయన పాత్రలోనిది త్రాగునో, వాడు ప్రభువుయొక్క శరీరమును గూర్చియు రక్తమును గూర్చియు అపరాధియగును. [28]కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొనవలెను; ఆలాగు చేసి ఆ రొట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను. [29]ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు. [30]ఇందువలననే మీలో అనేకులు బలహీనులును రోగులునైయున్నారు; చాలమంది నిద్రించు చున్నారు. [31]అయితే మనలను మనమే విమర్శించుకొనిన యెడల తీర్పు పొందక పోదుము. [32]మనము తీర్పు పొందినయెడల లోకముతోపాటు మనకు శిక్షావిధి కలుగకుండునట్లు ప్రభువుచేత శిక్షింపబడు చున్నాము. [33]కాబట్టి నా సహోదరులారా, భోజనము చేయుటకు మీరు కూడివచ్చునప్పుడు ఒకనికొరకు ఒకడు కనిపెట్టుకొని యుండుడి. [34]మీరు కూడివచ్చుట శిక్షావిధికి కారణము కాకుండునట్లు, ఎవడైనను ఆకలిగొనినయెడల తన ఇంటనే భోజనము చేయవలెను. నేను వచ్చినప్పుడు మిగిలిన సంగతులను క్రమపరతును.**

**వచనము 27.** ఈ వచనము పట్ల క్రైస్తవులు ఎంతోకాలముగా దిగ్భ్రమచెందుచున్నారు. ప్రభువు రాత్రి భోజనములో **అయోగ్యముగా** పాలుపొందుతామేమో అని కొందరు భయపడుతున్నారు. వారి స్వంత పాపముల ఎరుకతో, కొందరు అయిష్టముగా లేక తిరస్కారముగా రొట్టె విరుస్తున్నారు.

అయోగ్యముగా ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందుట పాపముల విషయమై మారుమనస్సు పొందకుండ పాలుపొందుటని అర్ధమవుతుంది. చాలా మంది క్రైస్తవులు వారి పాపములన్నిటిని మొత్తముగా విడిచిపెట్టలేదు (కొలొస్స. 3:8 చూడండి). దానితో పాటు, చాలామంది వారు ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందుచుండగా ఏదో ఒక విషయము దగ్గర వారి మనస్సులలో కొట్టుమిట్టాడు తున్నారు. ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందుటకు ఎవరు యోగ్యులు కారనునది ఒక ఆలోచన. ఏదోఒక చివరి దశలో క్రైస్తవులందరు యోగ్యముగా ఉండవలెనని పౌలు వారిని పిలుస్తున్న ట్లుయితే, ఎవరు రొట్టె విరచుటకు లేక పాత్రలోనిది త్రాగుటకు సాహసించరు.

ప్రభువు **శరీరమును** మరియు **రక్తమును** పాటించుటలో అది సిలువపై ప్రభువు భౌతిక శరీరమును సూచిస్తుండవచ్చును లేక క్రీస్తు శరీరముగా సంఘమును సూచిస్తుండవచ్చును అని ఈ వచనము యొక్క మంచి అవగాహన ఇస్తున్నట్లు కనిపిస్తుంది. "ప్రభువు శరీరము మరియు రక్తము"ను సంఘముతో సమానము చేయుట అసాధారణమౌతుంది మరియు కేవలము క్రీస్తు శరీరముతో కూడ కాదు. కక్షల విభజనయొక్క (11:18) అదే ఏర్పాటులో ప్రభువు రాత్రి భోజనమును చర్చించుట ద్వారా పౌలు ఉపయోగించు పూర్తి పదబంధమును లెక్కించవచ్చును. ప్రభువు రాత్రి భోజన నియమాకమును గూర్చి అపొస్తలుడు వ్రాస్తున్నాడు ఎందుకంటె అది ప్రభువు మరియు ఆయన ప్రజలయొక్క ఐక్యతను ప్రకటిస్తుంది. పౌలు, వారి ఐక్యతను ప్రకటించుటకు రొట్టె

విరచుటలో వారి మూఢతను మరియు వెంటనే సహవాస భోజనమని పిలువబడు (11:20, 21) దానిని చేస్తుండగా వారి సాంఘీక-ఆర్థిక వరుసలలో వారిని వారు విభజించుకొనుటను, కొరింథీయులపై ముద్రించకోరు కొంటున్నాడు.

ప్రభువు రాత్రి భోజనమును తీసికొనుటలో వారి అభ్యాసముల ద్వారా దాని సారాంశమును వారు కాదనుచుండగా దానిని తీసికొనుట "అయోగ్యముగా పాలుపొందుట" అవుతుంది. వారి స్వార్థప్రయోజన ముల కొరకు ఇతరులు ఏమనుకొంటారో చూడకుండ క్రైస్తవులు శరీరమును విభజించినప్పుడు వారు ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందుట "అయోగ్యము." KJV దానిని ఇలా చెబుతుంది, తన పాపక్షమాపణలో క్రైస్తవుని వివరించలేదు అయితే కొరింథులో భోజనములో వారు పాలుపొందు విధానమును వివరించినది. రొట్టె మరియు పాత్రను పంచుకొనుట ద్వారా కొరింథీయులు శరీరము యొక్క ఐక్యతను బహిరంగముగా చాటుతున్నారు, తరువాత సమృద్ధికలిగినవారు ఒక ప్రక్క, ఆకలిగొనినవారు మరొక ప్రక్క గుంపులుగా విడిపోతున్నారు. ప్రభువు శరీరము మరియు రక్తము విషయములో సంఘవిభజన సభ్యులను **అపరాధులను** చేస్తుంది. Gordon D. Fee విషయము ఇలా ఉంటుందనుకొనినాడు:

> వారు భోజనము తీసికొను విధానము తృప్తిపడుట కన్న కచ్చితముగా అంత ఎక్కువ కాదు బహుశా తక్కువ అన్నట్టు కనబడుతుంది . . . ఎందుకంటె వారు క్రీస్తును గూర్చి సరిగా ఆలోచించుట లేదు, లేక ఆయనతో సరైన సంబంధములో ఉండుటలో తప్పిపోయినారు, అయితే ఇతరులను వారు నిందించుట ద్వారా వారు ముఖ్యమైన మరణ విషయమును అస్థిత్వము లేనిదిగా చేసినారు.[25]

**వచనము 28.** ఒక వ్యక్తి తన దయనుబట్టి, తన కుటుంబమును ఆదరించుటనుబట్టి, లేక అతనేమైయున్నాడు అను అతని మొత్తము నకు సహకరించు వాస్తవములయొక్క ఏ కలయిక నుండైనా ప్రతిఫలించుట ద్వారా తన స్వపరీక్షనుండి లబ్ధిపొంద వచ్చును. ప్రతి క్రైస్తవుడు అతడు, ఆమె క్రీస్తుపట్ల తన విశ్వాస్యతను పరీక్షించుకొన వచ్చును. ఈ మనసిక స్థితి సమాజముగా ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందుటను సరిగా అనుసరించి ఉంటుంది. "ప్రభువు శరీరము మరియు రక్తము" కొరకు లేక సంఘముయొక్క ఏకత్వము కొరకు, కొరింథులోని సంఘముయొక్క స్వపరీక్ష, భోజన సూచనలను ఆలోచించుటయై యున్నది.

పౌలు, కొరింథీయులు తమ అభ్యాసములను పరీక్షించుకొనవలె నని వారిని పిలిచినాడు: **కాబట్టి ప్రతి మనుష్యుడు తన్నుతాను పరీక్షించుకొనవలెను.** గత వారములో ఒక క్రైస్తవుడు చేసిన పాపమును జ్ఞాపకము చేసికొనుట, ప్రభువు రాత్రి భోజనమును తిరస్కరించు పిలుపు కాదు. ఆలాగైతే, ఎవరు ఎప్పుడు రొట్టె విరువలేరు పాత్రలోనిది త్రాగలేరు. అందరు పాపము చేసియున్నారు (రోమా. 3:23); అందరు రోజు పాపము చేస్తారు. పౌలు ఉద్దేశము అది కాదు, రొట్టె మరియు పాత్ర పంచబడుచుండగా క్రీస్తు మరణముపై ఒకని మనస్సును పెట్టియుండక పోయినట్లయితే, అతడు భోజనమును తీసికొనకూడదు. "అయోగ్యముగా" (11:27) తీసికొను టలో వీటిలో ఏది

చేరి ఉండదు. ఈ సందర్భములో, భోజన సమయములో గుర్తుగా ఉన్న ఐక్యతను అభ్యాస పూర్వకముగా అన్వయించుకొమ్మని పౌలు వారిని వేడుకొంటున్నాడు. ఒక క్రైస్తవుడు పరీక్షించుకొనవలెను మరియు తన పాపపు ప్రవర్తనను మార్చు కొనవలెను; అయితే ఇది ప్రభువు రాత్రి భోజనము తీసికొను సమయములో మాత్రమే నిజము కాదు గాని ఇతర సమయములలో కూడ వాస్తవమైయున్నది. భోజనము చేయుచున్నప్పుడు, ప్రభువు శరీరములోని ప్రతి సభ్యుడు సిలువను మరియు తన పాపమునకు చెల్లింపబడిన మూల్యమును ధ్యానించుటకు తన్నుతాను పిలుచు కొనవలెను. అదంతా వాస్తవము, అయితే దానిని ఐక్యతతో చేయకపోవుట కొరింథీ సంఘము యొక్క తప్పు. క్రైస్తవులు ప్రభువు రాత్రి భోజనమును తీసికొని శరీరముయొక్క ఐక్యతను ప్రకటిస్తు న్నారు, అయితే అభ్యాసములో వారు విభజనను పాటిస్తున్నారు. వారి విభజన పద్ధతులనుబట్టి, వారు భోజనమును అయోగ్యముగా తీసికొంటున్నారు. అధిక సంపన్నులైన సభ్యులద్వారా ప్రేరేపింపబడు సాంఘీక ముఠాలుగా వారు చేరి వస్తున్నప్పుడు ఏమి జరుగుతుందో ఈ సహోదరులు చూడవలసి యున్నది. ఈ అభ్యాసములను పరీక్షించుకొనుట, దానిని తిరస్కరించుటకు నడిపిస్తుందని పౌలు కోరుకొనినాడు. సమాజ భోజనపు బల్లయొద్ద అందరు పాలు పొందుటద్వారా శరీరముయొక్క ఐక్యత తగినట్లుగా ప్రకటింపబడు తున్నప్పుడు, ప్రభువు రాత్రి భోజనము మరియు దానిని అనుసరించి వచ్చు సాధారణ భోజనము అదే సందేశమును గూర్చి మాటలాడు తున్నాయి.

శరీర ఐక్యతను కాదనుచుండగా ప్రభువు రాత్రి భోజనములో పాలు పొంది, తిని త్రాగుట ఒకని దండనకు గుర్తవుతుంది. కొరింథీయులు చేస్తున్నట్లుగా చేయుటద్వారా ప్రభువు రాత్రి భోజనపు అర్థమును కాదనుట సాధ్యమవుతుండగా, ఇతర విషయములలో అదే తప్పు చేయుట సాధ్యమవుతుంది. క్రైస్తవ నైతిక సూత్రములను బహాటముగా విడిచిపెట్టు ఏదైనా అదే ఫలితము కలిగిఉంటుంది.

**వచనము 29.** క్రీస్తుతో మరియు తోటి విశ్వాసులతో సహవాసము కలిగి ఆయనను జ్ఞాపకము చేసికొనుటకు మరియు నిత్యజీవము కొరకు ధైర్యముగా ఎదురుచూచుటకు ప్రభువు రాత్రి భోజనములో **తిని**, **త్రాగువాని** కొరకు క్రీస్తు మాదిరియైయున్నాడు. రొట్టె విరచునప్పుడు మరియు పాత్రలోనిది త్రాగుచున్నప్పుడు శరీరమును సరిగా తీర్పు తీర్చకపోవుట ప్రభువు తీర్పు (κρίμα, *krima*)ను ఆహ్వానించుట అవుతుంది అనగా, ఆయన దండనను ఆహ్వానించుట.

"శరీరము" అనగా పౌలు ఉద్దేశమేమిటి? చాలామంది అపొస్తలునియొక్క భోజన వివరణపై దృష్టి నిలుపుతారు కాని ఆ వివరణకు అతనిని నడిపించిన పరిస్థితులను చూచిచూడనట్లు పోతారు. "శరీరము"నకు దీర్ఘ సందర్భము నిర్వచనమును అందిస్తుంది.

ఈ వచనములో "శరీరము" క్రీస్తు శరీరము సిలువపై వ్రేలాడబడినట్లు ఆయన అక్షరార్థ శరీరమని తరచుగా అవగాహన చేసికొనినారు. 11:27లో రొట్టె మరియు పాత్రలో "అయోగ్యముగా పాలుపొందుటను" గూర్చి అపొస్తలుని హెచ్చరికతో కలిపి, ప్రభువు ద్వారా చెల్లించబడిన మూల్యము మరియు సిలువపై వ్రేలాడిన ఆయన శరీరముపై ఒకని

మనస్సును కేంద్రీకరించుటలో తప్పిపోవుట, తనపై శిక్షావిధిని తెచ్చుకొనుటకు అయోగ్యముగా తీసికొనుటయైయున్నది. KJV తర్జుమాను అందించుట ద్వారా గందరగోళమును, మరియు దుర్బలమైన గ్రీకు వ్రాతప్రతులను జతచేసినది: "*అయోగ్యముగా* తిని త్రాగువాడు, *ప్రభువు* శరీరమని వివేచింపక తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు." (నొక్కిచెప్పుట జతచేయబడినది.) 11:29లో శ్రేష్టమైన మరియు పాత వ్రాతప్రతులు "అయోగ్యముగా" అను మాటను తిరిగి చెప్పలేదు, "ప్రభువుయొక్క"కు సమానముగా దేనిని కలిగిలేవు. "శరీరమును సరిగా వివేచింపక" తిని త్రాగు వారికొరకు పౌలు తీర్పును గూర్చిన హెచ్చరిక చేస్తున్నాడు.

సంఘము కొరకు పౌలు ద్వారా వాడబడిన సాధారణ అలంకారము "శరీరము." ". . . అనేకులమైన మనము ఒక్క శరీరమై యున్నాము" (10:17); ". . . యేలాగు శరీరము యొక్క అవయవము లన్నియు అనేకములైయున్నను ఒక్క శరీరమై యున్నవో . . ." (12:12) అని అతడు చెప్పినాడు. సరైన ఆత్మ పరీక్ష లేకుండ భోజనము తీసికొనుట కొరింథీయుల తప్పిదము; అది విభజనలు ఆమోదయోగ్యమైనట్లుగా, ప్రభువు శరీరమైన సంఘము ను ఉపయోగించుట. కొరింథీయులు ఆలోచించుటకు నిర్లక్ష్యము చేసేది సిలువపై అక్షరార్ధమైన ప్రభువు శరీరమును కాదు; వారు సంఘ ఐక్యతను ఎత్తిపట్టుకొనుటలో తప్పిపోయినారు.

**వచనము 30.** అప్పుడు పౌలు **ఇందువలననే మీలో అనేకులు బలహీనులును రోగులునైయున్నారు; చాలామంది నిద్రించు చున్నారు** అని ప్రకటించినాడు. ఇతర స్థలములలో పౌలు "మరణము"నకు అలంకార అర్ధముగా "నిద్ర"ను వాడినాడు (15:51; 1 థెస్స. 5:10). "చాలామంది నిద్రించు చున్నారు" కొరింథులో ఆత్మీయముగా మరణించిన క్రైస్తవులు చాలామందని చెప్పుట అపొస్తలునియొక్క సున్నితముగా చెప్పు పద్ధతియైయున్నది. "మీలో అనేకులు" అని గుర్తుచేయుట వారు "బలహీనులు మరియు రోగులు." రొట్టెను పాత్రను పుచ్చుకొనుట ద్వారా సంపన్నులు శరీరముయొక్క ఏకత్వమును తెలిపినప్పుడే వారి విందులలో ఒంటరిగా ఉండుట ద్వారా వారిని వారు వేరుపరచుకొని, "అయోగ్యముగా" తిని త్రాగుచున్నారు (11:27). "ఇందువలననే" ఉపద్రవములు వారి పైకి వచ్చియున్నవి. భక్తిలేకపోవుట యొక్క ఫలితమే కొరింథులో శ్రమలు కలిగినవని పౌలు స్థిరముగా చెప్పినాడు. కొందరు ప్రభువుచేత పవిత్రపరచబడినారు (11:32; హెబ్రీ. 12:5-7 చూడండి), సంఘము సాధారణముగా హత్తుకొనిన వేషధారణనుబట్టి మరికొందరు మరణించినారు కూడ.

**వచనము 31.** తన హెచ్చరికను నొక్కి చెప్పుటకు (ఛేదార్ధక భాగములోని నిర్ణాయక భాగము εἰ [*ei*] ద్వారా అనుసరించిన షరతులు గల భాగములో నిశ్చయార్ధకమైన ἄν [*an*]) సంకలన గుర్తు ఉంచుటద్వారా అపొస్తలుడు వాస్తవ స్థితికి విరుద్ధతను వినియోగించి నాడు. వారు తమ్మును తాము పరీక్షించుకొంటున్నారా, లేదా అను విషయముపై తీర్పును చెప్పుట పౌలుకు అనవసరము. అతి ప్రాముఖ్యమైన విషయము దేవుడు వారిని తీర్పు తీర్చలేదు. అయినప్పటికి, వారు తమ్మును తాము తీర్పు తీర్చుకొనలేదు. **మనలను మనమే విమర్శించుకొనినయెడల తీర్పు పొందకపోదుము** అని పౌలు వ్రాసినాడు. తమ్మును తాము పరీక్షించుకొనుటకు

తిరస్కరించిన క్రైస్తవులకు దేవుడు తీర్పు తీర్చినాడు. పాపములకొరకు మారుమనస్సు పొందుట ద్వారా ఆత్మ పరీక్ష వస్తుంది దేవుని మహిమపరచి ఆయన శక్తిని పొందుటకు అది మార్గమైయున్నది. వారి అభ్యాసములను నిజాయితీగా చూచు కొమ్మని కొరింథీయులకు పౌలు హెచ్చరిక. ప్రథమ పురుష బహు వచనమును అతడు వాడుటవలన సర్వనామము అతని గద్దింపును మెతకజేసినది. వారితో తాను గుర్తింపబడుట ద్వారా, భక్తిగల జీవితములు జీవించుటకు ఆత్మ పరీక్ష ఎప్పటికి అంతముకాని అంశమని అతడు సూచించినాడు.

**వచనము 32.** ప్రథమ పురుష బహువచనమును అతడు వాడుట కొనసాగించుచుండగా, **మనము తీర్పు పొందినయెడల . . . ప్రభువుచేత శిక్షింపబడుచున్నాము** అని అపొస్తలుడు వ్రాసినాడు. కొరింథు సంఘములోని విషయము లలో దేవుని జోక్యము, కనీసము కొందరు రోగులగుటకు మరియు మరణించుటకు ఫలితమైనది. దేవుడు దూరముగా నిలువబడిలేడు, తన సంఘము ఏమైతే కోరుకొంటుందో దానిని చేయనిస్తున్నాడు. ఆయన ఎప్పటికి దూరముగా ఉండడని క్రైస్తవులు నమ్ముటకు ఏ కారణము లేదు. KJV తర్జుమాదారులు "మనము ప్రభువువలన పరిశుద్ధపరచబడు చున్నాము . . ." (ὑπὸ τοῦ κυρίου παιδευόμεθα, *hupo tou kuriou paideuometha*) అను గ్రీకు పదబంధమును ఇచ్చినారు. నొక్కి చెప్పు మాట క్రమము ఈ అర్థమును సూచిస్తుంది: "ప్రభువు ద్వారా తప్ప మరి ఏ ఇతరులవలన క్రైస్తవులు పవిత్రపరచబడరు."

దేవుని న్యాయమార్గములు మానవ గ్రహింపునకు అవతల ఉన్నవని యోబు కనుగొనినాడు (38 చూడండి), అయితే ఇంతవరకు స్పష్టమైయున్నది: **లోకముతో పాటు** [వారికి కూడ] **శిక్షావిధి కలుగకుండునట్లు** దేవుడు ఆయనను ప్రేమించువారిని తీర్పు తీర్చి పవిత్రపరుస్తున్నాడు. ప్రభువు తీర్పులన్ని యుగాంతమునకు బదలాయింపబడినవి కావు. ఆచారముగా కొరింథీ విశ్వాసులు అంగీకరించిన విభజన క్రమమునుబట్టి వారి దీపస్తంభము ఆయన సముఖము నుండి తీసివేయబడుతుందను సాధ్యతతో బెదిరింపబడి నారు (ప్రకటన 2:5 చూడండి).

**వచనము 33.** ఈ వచనములో **నా సహోదరులారా** అను ప్రియమైన పదబంధముతో తన స్పష్టమైన మాటలను అపొస్తలుడు సున్నితయు చేసినాడు. వారు సమాజముగా కూడివచ్చినప్పుడు కొరింథీయులలో ఉన్న విభజన అంశమును అతడు ఇక్కడ కూడ విడిచిపెట్టలేదు. ప్రభువు రాత్రి భోజనమును గూర్చిన అతని చర్చ, ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందుచున్నప్పుడు సంఘము యొక్క నిర్దిష్టమైన దుర్వినియోగమునకు సంబంధించియున్నది. వారి విభజన మరియు ఐక్యతకొరకైన వారి అవసరతను గూర్చి అతని బోధను ముగించుచుండగా, 11:17లో ప్రారంభమైన హెచ్చరికలను పౌలు సంక్షేపిస్తున్నాడు. దేవుని ప్రజలు - ధనవంతులు లేక పేదలు, యూదులు లేక అన్యులు, స్వతంత్రులు లేక దాసులు, పురుషులు లేక స్త్రీలు, యువకులు లేక వృద్ధులు - అందరు అపరాధులే మరియు సిలువలో తెలియజేయబడిన దేవుని కృప అందరికి అవసరమై యున్నది.

**ఒకని కొరకు ఒకడు కనిపెట్టుకొని యుండుడి** అను పౌలు హెచ్చరిక, సాధారణ

భోజనమునందు సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమునందు (ఎఫెసీ. 4:3) అందరు చేరవలెనని ఆయన పిలుపైయున్నది. ప్రభువు రాత్రి భోజనమును పాటించు సమయములో వారు రొట్టె విరచి పాత్రలోనిది త్రాగునప్పుడు చేసే అదే ప్రకటన, ఈ భోజన సమయములో వారి సాంఘీక పరస్పర కలయికలో చేయవలసిన అవసరమున్నది. అవి రెండు వేరువేరు సంఘటనలైనప్పటికి, ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందుట మరియు సాధారణ భోజనమును తీసికొనుట రెండు దేవుని ప్రజల ఐక్యతకు సహకరించవలసిన అవసరమున్నది.

**వచనము 34.** ఆకలిని తృప్తిపరచుకొనుట ప్రభువు రాత్రి భోజన ఉద్దేశము కాదు. **మీరు కూడి వచ్చుట శిక్షావిధికి కారణము కాకుండునట్లు, ఎవడైనను ఆకలి గొనినయెడల తన యింటనే భోజనము చేయవలెను** అని అతడు వ్రాసినాడు. క్రైస్తవులు సమాజముగా కూడివచ్చినప్పుడు కలసి భోజనమును పంచుకొన వచ్చును లేక పంచుకొనక పోవచ్చును; అయితే ఒకవేళ వారు పంచుకొంటే, భోజనము క్రీస్తు శరీరముయొక్క ఐక్యతను దృఢ పరచేదిగా ఉండవలెను గాని కాదనేదిగా ఉండకూడదు. క్రీస్తునందు సహోదరి సహోదరులతో కొంతమంది క్రైస్తవులు స్వేచ్ఛగా పంచు కొనుటకు ఇష్టపడక పోయినట్లయితే, వారి ఆకలిని తృప్తిపరచు కొనుటకు వారికి ఇండ్లు కలవు. ప్రభువు రాత్రి భోజనము మరియు సాహవాస భోజనమునకు మధ్య ప్రత్యేకమైన వ్యత్యాస మున్నదని హెచ్చరిక సూచిస్తుంది. అవసరమునుబట్టి, ప్రభువు రాత్రి భోజనము విశ్వాస నిర్మాణ సంఘటనయైయున్నది. అది రాజీలేకుండ ప్రభువు దినపు సమావేశములో భాగమైయున్నది. పౌలు వ్యక్తిగతముగా వచ్చినప్పుడు ఈ విషయములకు సంబంధించి కొరింథీయులకు చెప్పుటకు చాలా సంగతులు కలిగియున్నాడు అనునది నిస్సంశయము.

## అన్వయము

### క్రైస్తవులు మరియు ఆచారములు (11:1-16)

తల ముసుకులను గూర్చిన ప్రశ్న ఒక ప్రత్యేకమైన సమయము మరియు స్థలములో ఒక నిర్దిష్ట శ్రోతలకు సంబంధించినది. కొరింథీయులకు తల ముసుకులు ఒక చిహ్నమైయున్నవి. వారి ఉపయోగము అతి ప్రాముఖ్యమైన విషయమునకు గుర్తింపైనది. ఆరాధన మరియు సంఘ జీవితములో పురుషులు నాయకత్వ మును తీసికొనవలెనని అపొస్తలుడు ఎదురుచూచినాడు. స్త్రీ తన తలకు ముసుకు ధరించనప్పుడు లేక పురుషుడు తన తలకు ముసుకు ధరించినప్పుడు, సంఘ నాయకత్వము కొరకైన దేవుని ఏర్పాటును, ఆ అభ్యాసము అవమానపరచుటను గూర్చి చెప్ప బడినది. అదనపు చిక్కుగా, విగ్రహారాధకుల ఆరాధన పురుషులు తలలు కప్పుకొనుటను కోరుతుంది. పురుష నాయకత్వ మునకు గురుతుగా ఉన్న ఆ ఆచారము పౌలును కలవరపెడుతుంది; సరిపెట్టు కొంటున్నట్లు కనిపిస్తున్న విగ్రహారాధన అభ్యాసముల ఆచారములను అతడు తిరస్కరించినాడు.

కొరింథీయుల కొరకైన పౌలు హెచ్చరికలు ఆధునిక క్రైస్తవులకు క్రింది విషయములను బోధిస్తున్నాయి: (1) ఆచారము నైతికముగా మధ్యస్థముగా ఉన్నప్పుడు, ఆచారమును గౌరవించుటకు విశ్వా సులు బాగా పనిచేస్తారు. (2) అది తెలియజేయబడిన సందర్భ ములో నుండి సాంఘీకాచారము వేరుచేయబడనేరదు. క్రైస్తవుడు ఆచారము ను గౌరవించినా, గౌరవించకపోయినా ఆచారపు నైతిక మరియు మత సూచనలు లెక్కలోనికి తీసికొనబడతాయి. (3) సాంఘీకాచారము తప్పకుండ గుర్తింపు విలువ కలిగియున్నది, దానిలో క్రీస్తు బోధలు వేరుపారి వర్ధిల్లునట్లు అది మర్యాదకరమైన, క్రమమైన లోకమును బలపరుస్తుంది. (4) క్రైస్తవులముగా, గుర్తింపు కలిగిన నైతిక మరియు మత విషయములలో మనము స్థిరముగా నిలువబడ వలెను. వ్యక్తిగతముగా చెప్పబడినవాటి కొరకు మరియు ఒకని స్వతంత్ర్యమును స్థిరముగా చెప్పువాటి కొరకు సాంఘీకాచారములను తిరస్కరించుట, క్రీస్తు విషయములో అవివేకము మరియు హాని కరము అవుతాయి.

## ప్రభువు రాత్రి భోజనము: జ్ఞాపకార్థము మరియు అంతకంటె ఎక్కువ

## (11:17-34)

క్రైస్తవులకు, ప్రభువు దినమున సంఘము కూడుకొనుట మన మత జీవితములలో ముఖ్యమైన సంఘటన. మన పరస్పర విశ్వాసమును రూఢిగా చెప్పుటకు, పరస్పర సహవాసమును ఆనందించుటకు, ఒకరినొకరు ప్రోత్సహించుటకు, మరియు అన్నింటికి మించి దేవుని ఆరాధించుటకు మనము సమాజముగా కూడివచ్చు సమయమది. "వారములో మొదటి రోజున సంఘము సమాజముగా కూడుటయొక్క ఉద్దేశమేమిటి?" అను ప్రశ్నకు విశ్వాసులు సిద్ధమైన సమాధానము కలిగియున్నారు. రెండు ఆలోచనలు ఉదహరించ వలసియున్నది.

మొదట, *విశ్వాసముయొక్క పరస్పర ఒప్పుకోలులో ఒకరినొకరు రూఢిపరచుటకు, సహకరించుటకు మరియు భక్తిగల, సేవాభావపు జీవితములో ఒకరినొకరు ప్రోత్సహించుట కొరకు క్రైస్తవులు సమాజముగా కూడతారు.* సంఘకూడికలు పరస్పర సహవాసమును ఆనందించుటను గూర్చినది, దానంతటిలో సహవాసము ఇమిడి ఉంటుంది. మనము కలిసియుండుటలోని ధైర్యసాహసముల సంతోషమును అనుభవిస్తాము. ఆ కారణమునుబట్టి, హెబ్రీ గ్రంథకర్త ఇలా వ్రాసినాడు, "ఆ దినము సమీపించుట మీరు చూచినకొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము" (హెబ్రీ. 10:24, 25).

సమాజకూడిక యొక్క ఈ మూలకము క్రైస్తవ-నిర్ధిష్ట కేంద్రమైయున్నది; అయితే మనము కూడుకొనుటకు రెండవ ఉద్దేశము ఉన్నది, ఇది చాలా ప్రాముఖ్యమైనది. *సమావేశము ఆరాధించుటకు కూడ.* సమావేశము దైవ కేంద్రితమైనది దానిలో విశ్వాసుల సామర్ధ్యములు గౌరవము మరియు ఆలోచనా పూర్వక మైన స్తుతితో నిండి ఉంటాయి. ఆయనను స్తుతించుటకు మన తొట్రుపాటు ప్రయత్నములపై,

మనమారాధించు దేవుడు దయ చూపిస్తాడని మనము నమ్మవలసియున్నది.

ఆరాధనలో ఇతర వైఖరులవలె ప్రభువు రాత్రి భోజనము, ఒక ఉద్దేశముకంటె ఎక్కువ వాటికొరకు పనిచేస్తుంది. "ప్రభువు రాత్రి భోజనము దేనికొరకు? మనము కూడికొనినప్పుడు రొట్టె ద్రాక్ష రసము ఎందుకు తీసికొనుచున్నాము? ఆరాధన మరియు సహవాసము ఒకదానికొకటి ఎలా సంబంధము కలిగియున్నవి?" అని అడుగుట ద్వారా ప్రతి క్రైస్తవుడు లబ్ధి పొందవచ్చును.

వారము వారము పాటించేవి మూడు విషయములను గూర్చి ఉన్నవి. దేవుడు మన కనుగ్రహించిన ఈ వారపు సంఘటన యొక్క పూర్తి అర్థమును మనము జాగ్రత్తగా ఆలోచించుదాము.

*వెనుకకు చూచుట.* చాలా స్పష్టముగా, రొట్టెను విరచుట మరియు పాత్రలోనిది త్రాగుట వెనుకకు చూచుటకు సహాయ పడుతుంది; వారు జ్ఞాపకము చేసికొంటున్నారు. నజరేయు డైన యేసు దేవుని కుమారుడని సమిష్టిగా ఒప్పుకొనిన ప్రజలుగా విశ్వాసులు ఏకముగా బంధింపబడియున్నారు. ఆయన దేవుని క్రీస్తుగా ఉండి దేవుని కుడిపార్శ్వము నుండి పరిపాలిస్తున్నాడు. యేసుకు దేవుడు మానవ శరీరమును ఇచ్చినాడు. మనమిలా చదువుతాము:

> మన ప్రధానయాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను. గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయముకొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము (హెబ్రీ. 4:15, 16).

దేవుని ప్రజలు దేదీప్యమానమైన వారి చారిత్రక సంఘటనల ద్వారా నిర్వచించబడినారు. ఆకాశములోని ధనస్సునుండి (ఆది. 9:13) సునాద సమయములో శృంగనాదము చేయువరకు (లేవీయ. 25:9-12), దేవుడు జ్ఞాపకములతో ఎల్లప్పుడు తన ప్రజలచుట్టు ఉన్నాడు. ఇశ్రాయేలు తన కుమారుడని దేవుడు చెప్పినప్పుడు, ఆ సంఘటనను జ్ఞాపకము చేసికొనుటకు దేవుడు వారికి పస్కాను ఇచ్చినాడు. తొమ్మిదవ నెలలో, నలబై సంవత్సరముల అరణ్యవాస మును జ్ఞాపకము చేసికొనుటకు ఆ జాతి గుడారములను ఏర్పరచి వాటిలో నిద్రించినారు. ఇశ్రాయేలీయులు యొర్దాను నదిని దాటిన ప్పుడు, నది ఒడ్డునుండి పన్నెండు రాళ్ళను తీసికొని వాటిని జ్ఞాపకార్థముగా నిలువబెట్టవలెనని యెహోషువ వారికి చెప్పినాడు (యెహోషువ 4:20, 21). ప్రజలు వారి ప్రయోజనములతో కలిపి - వారికి ప్రియమైన విషయములను కూడ మరచి పోవుచున్న ట్లున్నారు. రొట్టెను విరచుట మరియు పాత్రలోనిది త్రాగుటలో, క్రైస్తవులు కాలములో వెనుకకు చూస్తారు; మనము మన సమాకాలీకులతో మరియు మనకన్న ముందున్న వారితో మన హృదయములను ఐక్యము చేస్తాము. మనము జ్ఞాపకము చేసికొంటాము. దేవుడు తన నిబంధనను నెరవేర్చినాడు; ప్రభువు తన్నుతాను రిక్తునిగా చేసికొని మానవుడైనాడు (ఫిలిప్పీ. 2:6, 7). పాపములో నశించిన ప్రజలను రక్షించుటకు ఆయన శ్రమపడి మరణించినాడు.

ప్రభువు రాత్రి భోజనములో, విశ్వాసులు చీలిన ఆయన దేహమును మరియు చిందిన ఆయన రక్తమును జ్ఞాపకము చేసికొంటున్నాము.

*చుట్టు చూచుట.* రొట్టె విరచుటలో, క్రైస్తవులు వెనుకకు చూస్తారు; అయితే మనము మన చుట్టుకూడ చూస్తాము. ప్రభువు రాత్రి భోజనము క్రీస్తు శరీరమును పంచుకొనుటయైయున్నది. పంచు కొనబడిన రొట్టె ద్రాక్షరసము సమిష్టి విశ్వాసమును తెలుపు తుంది. భోజనము ద్వారా యేసే క్రీస్తైయున్నాడని ఒప్పు కొనుటలో మనము ఒకరితో ఒకరము స్థిరముగా చెప్పు కొంటాము మరియు బలపరచుకొంటాము. "మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలుపుచ్చుకొనుటయే గదా? - మనము విరచు రొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలుపుచ్చుకొనుటయే గదా?" అని పౌలు అడిగినాడు (1 కొరింథీ. 10:16). ప్రభువు రాత్రి భోజనము సజీవమైన క్రీస్తు శరీరమును గూర్చినది, ఆత్మద్వారా స్థిరపరచ బడినది, లోకములోని పాపముతో ఇబ్బందిపడుటను గూర్చినది. సంఘటన పంచుకొనుట - ఒకరితో ఒకరు పంచుకొనుట మరియు క్రీస్తుతో పంచుకొనుట. విశ్వాసులుగా, మనము పాత్రలోనిది త్రాగుతాము, రొట్టెను విరుస్తాము; అయితే దీనిని మనము ప్రజలముగా సమిష్టిగా చేస్తాము. సంఘము ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందుచున్నప్పుడు, యుగాలతరబడి మన తండ్రులు తల్లులు జ్ఞాపకము చేసికొనిన దానిని మనము నమ్మి జ్ఞాపకము చేసికొనుచున్నాము.

ప్రభువు రాత్రి భోజనములో పంచుకొనుట ఒకే సంఘముయొక్క ఉద్దేశమును మించిపోతుంది. క్రీస్తు సంఘ సభ్యులైన దేవుని ప్రజలు స్థలము కాలము అంతటా కలిసి ఐక్యమవుతారు, దేశాల హద్దులనుదాటి ఒకరికొకరు విశ్వాసములో సహకరించుకొంటారు. పసిఫిక్ మహా సముద్రములో ఎక్కడో ప్రభువు దినము ప్రారంభము కాగా, విశ్వాసులు కూడుకొని ఆరాధిస్తారు. ప్రభువు రాత్రి భోజనము లో, వారు దృశ్యరూపములో వారి సమిష్టి ఒప్పుకోలును తెలియ జేస్తారు: క్రీస్తు మానవ పాపముకొరకు మరణించి తిరిగి లేచినాడు. రోజు మరియు భోజనపు సాధనముల ద్వారా, విశ్వాసులు విమోచింపబడిన ఒక గొప్ప సమూహముగా కలిసిపోతారు. ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందుట ద్వారా, యేసు మాదిరిగా ఉంచిన జీవన విధానమునకు సమిష్టిగా అర్పించుకొనుటను స్థిరముగా చెబుతాము మరియు మనము నిత్యజీవమును గూర్చిన సమిష్టి నిరీక్షణతో కలసి ఎదురుచూస్తాము. ప్రభువు రాత్రి భోజనము వెనుక కు చూచేది, అయితే అది చుట్టు చూచేది, మనము ఒకరి నుండి ఒకరము నేర్చుకొనుచుండగా, ఒకరితో ఒకరము కలసి ఎదిగేది, ఒకరినొకరు సరిచేసికొనేది, ఒకరికి ఒకరము సహకరించు కొనేది, మరియు ఒకరిపట్ల ఒకరు జాగ్రత్త తీసికొనేది.

క్రైస్తవుడుగా ఉండుట అంటె, ఒక వ్యక్తి స్త్రీ లేక పురుషుడు తనకు ప్రభువుకు మధ్య కేవలము నిర్ణయము తీసికొనెడిది కాదు. అది శరీర జీవములో పాలుపొందుట కూడ అయిఉన్నది. యేసు ఆయన శరీరమైన సంఘము, వేరుపరచబడనేరవు. ప్రభువు రాత్రి భోజనము శరీర అనుభవమైయున్నది.

*ముందుకు చూచుట.* జ్ఞాపకార్థము మరియు విశ్వాసము యొక్క పరస్పర

ఒప్పుకోలుతో పాటు, ప్రభువు రాత్రి భోజనము వాగ్దానమునకు సాక్ష్యమిచ్చునదై యున్నది. అది పరలోకముపైపు ముందుకు చూచుటకు పిలుపైయున్నది. రొట్టె మరియు పాత్ర, ప్రభువు మరల వస్తానని వాగ్దానము చేసినాడని క్రైస్తవులకు గుర్తుచేస్తాయి. "మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పు డెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు" (11:26) అని పౌలు వ్రాసినాడు. కాలము ఎక్కడో ఒకచోట ముగుస్తుందను దానిని లౌకిక లోకము కాదంటుంది. ఉల్కాపాతము భూమినితాకినప్పుడు పెద్ద శబ్దముతో లోకము అంతమవుతుందని లేక మానవులు అణుబాంబులతో భూమిని నాశనము చేసినప్పుడు కాలము ముగుస్తుందని నాస్తికులు ఆలోచిస్తున్నారు. భక్తిహీనుల దృష్టిలో, అదంతా యాదృచ్ఛికము, ఏమి సంభవించినా దానిని పట్టించుకొనవలసిన అవసరములేదు.

చరిత్ర, ముగింపుపైపు కదులుతుందని సువార్త సందేశము యొక్క ప్రాథమిక వాగ్దానము. ఈ భూమియొక్క భవిష్యత్తు కేవలము యాదృచ్ఛికమో లేక పరిస్థితుల ప్రభావమో కాదు. నజరేయుడైన యేసుగా ఈ భూమిమీద జీవించిన ప్రభువే మన రక్షకుడిగా మరియు న్యాయాధిపతిగా కనిపించబోతున్నాడు. క్రైస్తవులు ప్రభువు రాత్రి భోజనమును తీసికొనుచున్నప్పుడు, అది తిరిగిలేచి మరల రాబోతున్న ప్రభువుపై ప్రతిబింబించు సమయము. ఈ లోకము మరియు మానవజాతి ఎక్కడకో పోతున్నారని విశ్వాసులు స్థిరముగా చెప్పు సమయము. దేవుడు తన లోకమునకు అధికారియని సంఘము గుర్తించుచున్నది.

*ముగింపు.* ప్రభువు రాత్రి భోజనము విశ్వాసమును స్థిరముగా చెప్పునదైయున్నది, గతమును చూచుటయైయున్నది. అది క్రీస్తుతో మరియు మన విశ్వాసమును పంచుకొనిన ఇతరులతో పంచుకొనుట; అది చుట్టు చూచునదైయున్నది. అది ఎదురుచూచుట మరియు నిరీక్షణను తెలియజేయునదై యున్నది, కాబట్టి భవిష్యత్తులోనికి చూచునదైయున్నది. భోజనము, జీవితమును ధ్రువపరచు, నిరీక్షణను ధ్రువపరచు, పంచుకొనుటను ధ్రువపరచు సంఘటన. ఇంతకు ముందేమున్నదో, ఇప్పుడేమున్నదో, ఇకముందు ఏముండ బోతుందో దానిపై శ్రద్ధ నిలుపుటయైయున్నది. అది మన మనస్సులను సిలువపైపు త్రిప్పుతుంది. రోమా ప్రపంచములో ఓటమికి గుర్తు అయిన ఒక సంఘటనలో, క్రీస్తు విజయమునకు గుర్తును సృష్టించినాడు. రక్షింపబడినవారు దేవునితో నిబంధనలో ఉన్నారని ప్రభువు రాత్రి భోజనము చెప్పుచున్నది.

---

సూచనలు

[1]Anthony C. Thiselton, "Realized Eschatology at Corinth," *New Testament Studies* 24 (July 1978): 521. [2]Richard E. Oster, Jr., *1 Corinthians*, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 1995), 253–75; Richard Oster, "When Men Wore Veils to Worship: The Historical Context of 1 Corinthians 11.4," *New Testament Studies* 34 (October 1988): 481–505. [3]Oster, *1 Corinthians*, 258.

[4]Joseph A. Fitzmyer, "Another Look at ΚΕΦΑΛΗ in 1 Corinthians 11.3," *New Testament Studies* 35 (October 1989): 510. Wayne Grudem, మంచి చర్చ అందించబడినది, "Does Κεφαλη ('Head') Mean 'Source' or 'Authority Over' in Greek Literature? A Survey of 2,336 Examples," *Trinity Journal*, new series 6 (Spring 1985): 38–59. [5]Walter K. Lacey "దాదాపుగా ఎల్లప్పుడు వారి గృహములలో ఉన్న" మధ్య మరియు క్రింది తరగతి స్త్రీల ను పరిశీలించినాడు. (Walter K. Lacey, "Women, Position of," in *The Oxford Classical Dictionary*, 2nd ed. [Oxford: Clarendon Press, 1970], 1139.) [6]Jack P. Lewis వేరే దృక్పథము కలిగియున్నాడు. 1 కొరింథీ. 11:4-16లో తల ముసుకులను గూర్చి పౌలు చర్చించునప్పుడు సమావేశముగా కూడుట విషయము కాదని మరియు 11:17, 18 వరకు సంఘము సమావేశముగా కూడివచ్చుట జరుగలేదని అతడు వాదించినాడు. (Jack P. Lewis, "The Role of Women in the Assembly: Epistles of Paul," in *These Things Are Written: Bible Lectures Presented at Harding from 1952 to 2012* [Searcy, Ark.: Truth for Today World Mission School, 2013], 700–2.) [7]Ben Witherington III, *Conflict and Community in Corinth: A Socio-Rhetorical Commentary on 1 and 2 Corinthians* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1995), 232. [8]Oster, "When Men Wore Veils," 493–97. Gordon D. Fee గ్రీకు, రోమా మరియు యూదా సంస్కృతులలో తల ముసుకుల రుజువులు లేవు అని చెప్పినప్పుడు అతడు తప్పుగా అర్థము చేసికొనినాడు. (Gordon D. Fee, *The First Epistle to the Corinthians*, The New International Commentary on the New Testament [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987], 507–8.) [9]Oster, "When Men Wore Veils," 504. పాలస్తీనాలో కాని లేక యూదులు వ్యాపించియున్న ప్రాంతములన్నిటిలో కాని తల ముసుకులు స్త్రీలు విధేయత చూపుటకు సూచించబడినవను సందర్భమును అతడు ప్రదర్శించగలిగినట్లయితే, అతని విషయము బలముగా ఉండెడిది. ఎఫెసీ. 5:23 స్త్రీ పురుషుల సంబంధముయొక్క పొడపైన ప్రశ్నవేయు సూచన కలిగియుండుటవలన, ఆలోచననుండి ఆ వచనమును తీసివేయుటకు Oster కోరుకొన్నట్లయితే అది ఆశ్చర్యమై యుండెడిది. [10]Everett Ferguson, "Of Veils and Virgins: Greek, Roman, Jewish, and Early Christian Practice," *Restoration Quarterly* 56 (Fourth Quarter 2014): 241.

[11]Ibid. [12]William F. Orr and James Arthur Walther, *1 Corinthians*, The Anchor Bible (Garden City, N.Y.: Doubleday & Company, 1976), 260. [13]Hans Conzelmann, *1 Corinthians*, trans. J. W. Leitch, Hermeneia (Philadelphia: Fortress Press, 1975), 185. [14]David E. Garland, *1 Corinthians*, Baker Exegetical Commentary on the New Testament (Grand Rapids, Mich.: Baker Academic, 2003), 520. [15]Garland, 529. [16]Herodotus *Persian Wars* 1.82.7. [17]Garland, 534–35. [18]Gerd Theissen, *The Social Setting of Pauline Christianity: Essays on Corinth*, trans. and ed. John H. Schütz (Philadelphia: Fortress Press, 1982), 148–49. [19]Raymond C. Kelcyప్రకారము ప్రభువు రాత్రి భోజనము"నకు ముందు కొరింథీయులు సాధారణ భోజనములో పాలు పొందేవారు. (Raymond C. Kelcy, *First Corinthians*, The Living Word Series [Austin, Tex.: R.B. Sweet Co., 1967], 51–52.) 11:33 యొక్క సూచన ". . . భోజనము చేయుటకు మీరు కూడివచ్చునప్పుడు ఒకని కొరకు ఒకడు కనిపెట్టుకొని యుండుడి," అనగా సాధారణ భోజనము తరువాత ప్రభువు రాత్రి భోజనము జరుగుతుందని. [20]వాక్కుపైన సమాచారము ప్యాట్రిస్టిక్కాలములో G. W. H. Lampeలో ఇవ్వబడినది, *A Patristic Greek Lexicon* (Oxford: Clarendon Press, 1961), 785–86.

[21]ఒకవేళ కొరింథులోని సాధారణ భోజనము యూదా 12 మరియు 2 పేతురు 2:13 యొక్క "ప్రేమవిందు"తో సమానము వచ్చును. (Duane Warden ఈ విందులు చర్చించబడినవి *1 & 2 Peter and Jude*, Truth for Today Commentary [Searcy, Ark.: Resource Publications, 2009], 385–87.) [22]Wayne A. Meeks, *The First Urban Christians: The Social World of the Apostle Paul*, 2nd ed. (New Haven, Conn.: Yale University Press, 2003), 68. [23]"యూకరిస్ట్" "కృతజ్ఞతలు" లేక "ధన్యవాదములు" అను అర్థము గల గ్రీకు మాటనుండి తీసికొనబడిన ఇంగ్లీషు మాట, ఈ మాటను కొన్ని మతగుంపులు ప్రభువు రాత్రి భోజనమును సూచిస్తూ వాడుతున్నాయి. [24]Augustine *Confessions* 7.10.16. [25]Fee, 557.